

తిరుపతిలో వేడుకగా కార్తీక దీపోత్సవం

Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

IRS PUBLICATIONS

irspublications12@gmail.com

మంగళవారం 19 నవంబర్ 2024 తిరుపతి

సంపుటి 1 సంచిక 150 పేజీలు 10 వెల: రూ.6.00

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## 21న హైదరాబాద్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము..



**హైదరాబాద్-సూర్య వాస్తవం**

ఈ నెల 21న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు రానున్నారు. ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న కోటి దీపోత్సవం కార్యక్రమంలో ఆమె పాల్గొననున్నారు. అందులో భాగంగా హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అక్కడ భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. పోలీస్, ఆర్ అండ్ బీ, అగ్ని మాపక శాఖ, విద్యుత్ శాఖ, వైద్యారోగ్య శాఖ, జీహెచ్ఎంసీతో నిర్వహించిన కో ఆర్డినేషన్ కమిటీ సమావేశంలో రాష్ట్రపతి భద్రతా ఏర్పాట్లపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. సెంట్రల్ జోన్ డీసీపీ ఆకాంక్ష్ యాదవ్‌తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రపతి పర్యటన దృష్ట్యా ఎక్కడ కూడా పొరపాట్లు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. భద్రతా ఏర్పట్లలో పాల్గొనే అధికారుల జాబితాను తమకు అందించాలని కోరారు. అగ్ని మాపక శాఖ పాత్ర కీలకమని అధికారులు అప్రమత్తంగా ఉండాలని వివరించారు. నిరంతరం ఫైర్ సిబ్బంది పర్యవేక్షణ చేయాలని కోరారు. జీహెచ్ఎంసీ ద్వారా పారిశుద్ధ్య పనులు నిరంతరం జరగాలని సూచించారు. స్ట్రీట్ లైటింగ్, లూస్ వైర్లు ఉంటే వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఐదు మెడికల్

- మిగతా 2లో..

# అన్యమత ఉద్యోగులకు వీఆర్ఎస్

**❖ఒప్పుకోకపోతే ఇతర శాఖలకు బదిలీ ❖ టీటీడీ పాలకమండలి తొలి సమావేశంలోనే ఆర్ఎస్ఎస్ అజెండా**



**తిరుమల-సూర్య వాస్తవం**

తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి)లో పనిచేస్తున్న అన్యమతస్తులకు విఆర్ఎస్ అమలు చేయాలని పాలకమండలి నిర్ణయించింది. టిటిడి నూతన పాలక మండలి తొలి సమావేశం అధ్యక్షులు బిఆర్ నాయుడు అధ్యక్షతన తిరుమలలోని అన్నమయ్య భవనంలో సోమవారం జరిగింది. ఈ సమావేశంలోనే అన్యమతస్తుల అంశం చర్చకు వచ్చింది. తిరుమల తిరుపతి దేవస్థానం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉండటంతో ఇతర శాఖల మాదిరే ఇక్కడా ఉద్యోగ నియమాకాలు జరిగాయి. రాజ్యాంగానికి అనుగుణంగా, ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ దశాబ్దాల తరబడి ఉద్యోగాల్లో కొనసాగుతున్న వీరికి తాజా నిర్ణయం పిడుగుపాటు. ఈ నియామకాలను ఆర్ఎస్ఎస్, బిజెపిలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ, తరచు వివాదాస్పదం చేసేవి. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమిలో బిజెపి కూడా భాగస్వామి అన్న సంగతి తెలిసిందే. దీంతో ఆర్ఎస్ఎస్ అజెండాలో భాగమైన 'టిటిడిలో అన్యమతస్తుల' అంశం పాలకమండలి తొలి సమావేశంలోనే ప్రస్తావనకు వచ్చింది. ఆర్ఎస్ఎస్ కోరుతున్నట్లుగానే అన్యమతస్తులను టిటిడి నుండి సాగనం పాలని నిర్ణయించారు. పాలకమండలి సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన ఛైర్మన్ బిఆర్ నాయుడు టిటిడిలో పనిచేస్తున్న అన్యమత ఉద్యో గులతో మాట్లాడి విఆర్ఎస్‌కు ఒప్పిస్తామని చెప్పారు. ఇందుకు ఒప్పుకోకపోతే వారిని ఇతర శాఖలకు బదిలీ చేయాలని ప్రభుత్వానికి నివేది స్తామన్నారు. అన్యమత ఉద్యోగులు ఎంతమంది ఉన్నదీ లెక్కలు తీస్తున్నామని చెప్పారు. సామాన్య సందర్శకులకు త్వరితగతిన శ్రీవారి దర్శనం కల్పించేలా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తీసుకురానున్నామని, దీనిని ఎలా చేయాలనే దానిపై అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. శ్రీనివాస సేతు పేరును తిరిగి గరుడ వారధిగా మార్పు చేస్తున్నట్లు చెప్పారు. అలిపిరి వద్ద టూరిజం కార్పొరేషన్ ద్వారా 'దేవలోక్' ప్రాజెక్టు (ప్రస్తుతం ముంతాజ్ హోటల్ నిర్మాణమవుతున్న స్థలం)కు కేటాయించిన 20 ఎకరాల భూమిని వెనక్కి తీససుకోవాలని నిర్ణయించినట్లు చెప్పారు. తిరుమలలో రాజకీయ ప్రసంగాలు నిషేధమని, దీనిని ఉల్లంఘిస్తే కేసులు పెడతామని తెలిపారు.

స్థానికులకు ప్రతి నెలా - మిగతా 2లో..

## శ్రీలంక ప్రధానమంత్రిగా హరిణి అమరసూర్య



**అమరావతి-సూర్యవాస్తవం**



శ్రీలంక ప్రధానమంత్రిగా హరిణి అమరసూర్యను అధ్యక్షుడు అనురా కుమార దిసానాయకే సోమవారం తిరిగి నియమిం చారు. దిసానాయక పార్టీ పార్లమెంటులో మెజారిటీ సాధించిన రెండు రోజుల తర్వాత అమరసూర్యను మళ్లీ ఆ పదవిలో నియమిం చారు. గురువారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 225 మంది సభ్యులున్న పార్లమెంట్‌లో దిసనాయకే వామపక్ష కూటమి 159 సీట్లు గెలుచుకుంది. విదేశాంగ మంత్రిత్వ శాఖకు నాయకత్వం వహించడానికి సీనియర్ శాసనసభ్యురాలు విజితా హేరాత్‌ను కూడా డిసానాయకే తిరిగి నియమించారు.

## మహిళలు, బాలికలపై నేరాలు పెరగలేదు

**• ఐదు నెలల్లో 7,393 కేసులు నమోదు • మండలిలో హోంమంత్రి అనిత**

**అమరావతి-సూర్య వాస్తవం**



రాష్ట్రంలో మహిళలు, బాలికలపై నమోదైన నేరాల్లో గణనీయమైన పెరుగుదల లేదని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. శాసనమండలి ఛైర్మన్ కె మోషేను రాజు అధ్యక్షతన మండలి సోమవారం ప్రారంభమైంది. ఇటీవల రాష్ట్రంలో మహిళలు, బాలికలపై అత్యాచారాలు, హత్యలు పెరుగుతున్న విషయం వాస్తవమేనా? అని వైసిపి సభ్యులు వరుదు కళ్యాణి, మొండితోక అరుణకుమార్, చంద్రగిరి ఏసురత్నం ప్రశ్నోత్తరాల సమయంలో హోంమంత్రిని అడిగారు. నేరాల్లో గణనీయమైన పెరుగుదల లేదని చెప్పిన హోంమంత్రి ఐదు నెలల్లో 7,393 కేసులు నమోదయ్యాయని వెల్లడించారు. ఈ సందర్భంగా కళ్యాణి మాట్లాడుతూ.. ప్రభుత్వం, పోలీసుల వైఫల్యం వల్ల రాష్ట్రంలో నేరాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని విమర్శించారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన దిశ యాప్ వల్ల మహిళలు ధైర్యంగా ఉన్నారని అన్నారు. ఈ యాప్‌ను ప్రభుత్వం కొనసాగిస్తుందా? లేదా అని అడిగారు. సభ్యులు కల్పలతా రెడ్డి మాట్లాడుతూ.. హత్యలు, అత్యాచారాలు తారాస్థాయికి చేరుకున్నాయని అన్నారు. ఇప్పటి వరకు ఎంతమందిని శిక్షించారో చెప్పాలని కోరారు. సభ్యులు ఏసురత్నం మాట్లాడుతూ.. దిశ యాప్ మహిళలకు రక్షణ కలిగించేందుకు ఉందన్నారు. ఈ సమయంలోనే అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. హోంమంత్రి మాట్లాడుతూ.. ఇప్పటి వరకు జరిగిన నేరాల్లో 48 గంటల్లో నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపామని చెప్పారు. గత ప్రభుత్వంలో పోలీసులు కాపలా కాయడానికే పరిమితం తప్ప మహిళలను రక్షించలేదన్నారు. మహిళా పోలీస్ స్టేషన్ల పేరు మార్చి దిశ స్టేషన్లుగా మార్చారని చెప్పారు. దిశ

- మిగతా 2లో..

## ఎందరు పిల్లలున్నా పోటీ చేయెుచ్చు

**- స్థానిక సంస్థల చట్ట సవరణకు శాసనసభ ఆమోదం**

**అమరావతి-సూర్య వాస్తవం**



ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలున్నా స్థానిక సంస్థల ఎన్నికల పోటీకి అర్హతను కల్పిస్తూ పంచాయతీరాజ్ (అమెండ్‌మెంట్) బిల్లు-2024, ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ చట్టాల సవరణ బిల్లు-2024కు శాసనసభ సోమవారం ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ అమెండ్‌మెంట్ బిల్లులను డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ తరపున పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, మున్సిపల్ చట్టాల సవరణ బిల్లును మున్సిపల్‌శాఖ మంత్రి పొంగూరు నారాయణ శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1960 ప్రాంతంలో జనాభా నియంత్రణలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుటుంబ నియంత్రణ పథకాలు ప్రవేశపెట్టాయని, కుటుంబ నియంత్రణలో భాగంగా తీసుకున్న నిర్ణయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలున్న వారిని అనర్హులుగా చేస్తూ చట్టంలో సవరణలు చేశారన్నారు. గత మూడు దశాబ్దాల కాలంలో జనాభా నియంత్రణ కోసం తీసుకున్న చర్యలతో సంతానోత్పత్తి సామర్థ్యం రేటు బాగా తగ్గిపోయిందన్నారు. 2001లో 2.6 నుంచి 1.5 శాతానికి తగ్గిపోయిందని వారు వివరించారు. ఇదే సమయంలో వృద్ధుల జనాభా రేటు ఎక్కువగా ఉందన్నారు. మారుతున్న సామాజిక, ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా జనాభాను పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న ఉద్దేశంతోనే చట్టంలో సవరణలు చేయాల్సి వచ్చిందన్నారు. గతంలో ఆయా చట్టాల్లో చేసిన సవరణలకు సంబంధించిన సెక్షన్లను తొలగిస్తూ ఎపి మున్సిపల్ చట్ట సవరణ, ఎపి పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లులకు శాసనసభ ఆమోదముద్ర వేసింది.

**మరిన్ని బిల్లులు**

వీటితోపాటు డాక్టర్ ఎన్‌టిఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ (అమెండ్‌మెంట్ బిల్లు-2024,

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# స్ఫూర్తిప్రదాత కనకదాస

**■ బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ■ అనంతపురంలో రాష్ట్ర స్థాయి జయంతి వేడుకలు**

**అనంతపురం-సూర్య వాస్తవం:** తన కీర్తనల ద్వారా ప్రజల్లో చైతన్యం తెచ్చిన స్ఫూర్తిప్రదాత భక్త కనకదాస అనిమంత్రి ఎస్.సవిత కొనియాడారు. శ్రీ భక్త కనకదాస రాష్ట్ర జయంతి ఉత్సవాలను బిసి వెల్ఫేర్ ఆధ్వర్యంలో అనంతపురంలో సోమవారం ఘనంగా నిర్వ హించారు. ముందుగా గుత్తి రోడ్డులో ఉను కనకదాస విగ్రహానికి మంత్రి సవితతో పాటు ఉమ్మడి జిల్లాల ప్రజాప్రతినిధులు, అధికారులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కెటిఆర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ.. భక్త కనకదాస రాష్ట్ర స్థాయి జయంతోత్సవాలను ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. సంఘటితంగా పోరాడితే ఏదైనా సాధించగలమనిచెప్పి తన కీర్తనల ద్వారా ఊరూరా తిరిగి ప్రతి ఒక్కరినీ కనకదాస చైతన్యవంతం చేశారనిఅన్నారు. హిందూపురం ఎంపి బికె.పార్థసారథి మాట్లాడుతూ.. భక్త కనకదాస యుగపురుషుడని, కురుబ కులానికి వన్నెతెచ్చిన మహనీయుడని పేర్కొన్నారు. ఆయన అడుగుజాడల్లో తామంతా నడిచేందుకుకృషి చేస్తామ న్నారు. ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. సిఎం కురుబ సామాజిక తరగతికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ వారికి అండగా నిలిచారన్నారు. సవితమ్మకు మంత్రి పదవి ఇచ్చారనితెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, - మిగతా 2లో..



## అన్యమత ఉద్యోగులకు వీఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

మొదటి మంగళవారం శ్రీవారి దర్శనం కల్పిస్తామన్నారు. 'శ్రీవాణి' ట్రస్టును రద్దు చేసి వేరే ట్రస్టులో విలీనం చేస్తామని తెలిపారు. నిత్యాన్నదానాన్ని మరింత మెరుగుపరిచేలా మెనూలో మరిన్ని ఆహార పదార్థాలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. టిటిడిలోని 17,400 శాశ్వత ఉద్యోగులకు, 7,530 కాంట్రాక్టు ఉద్యోగులకు బ్రహ్మోత్సవ బహుమానం పది శాతం పెంచి ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. తద్వారా రెగ్యులర్ ఉద్యోగులకు రూ. 15,400, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు రూ. 7,535 చొప్పున అందుతుందని చెప్పారు. శారదా పీఠానికి ఇచ్చిన స్థలాన్ని రద్దు చేసి టిటిడి స్వాధీనం చేసుకుంటుందని తెలిపారు. టూరిజం టికెట్ల కేటాయింపులో భారీ స్థాయిలో అవకతవకలు జరిగినట్లు ఆరోపణల నేపథ్యంలో తాత్కాలికంగా ఈ విధానాన్ని రద్దు చేస్తున్నట్లు చెప్పారు. విచారణ అనంతరం దీనిపై తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అన్నదాన కేంద్రంలో రెండు లక్షల మందికి అన్నప్రసాదం వితరణ చేస్తామని చెప్పారు. నూతన పరికరాలు అమర్చి, ఆధునీకరణకు టివిఎస్ కంపెనీతో ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. విలేకర్ల సమావేశంలో టిటిడి ఇఒ శ్యామలరావు పాల్గొన్నారు.

## 21న హైదరాబాద్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము..

(మొదటి పేజీ తరువాయి)

స్టాల్స్‌తో పాటు అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ముఖ్యంగా స్టేజ్ ఏర్పాటుపై ఆర్ అండ్ బీ శాఖ ధృవీకరణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ వెంటకాచారి, ఆర్డీఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తిప్రదాత కనకదాస

(మొదటి పేజీ తరువాయి)

పరిటాల సునీత, అమిలినేనిసురేంద్రబాబు, కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, రాష్ట్ర బిసి వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ పోలా భాస్కర్, రాష్ట్ర బిసి వెల్ఫేర్ సంచాలకులు, మేనేజింగ్ డైరెక్టర్ ఎ.మల్లికార్జున, కలెక్టర్ వినోద్ కుమార్, కురుబ సంఘాల నాయకులు పాల్గన్నారు.

## మహిళలు, బాలికలపై నేరాలు పెరగలేదు

(మొదటి పేజీ తరువాయి)

చట్టం లేకుండా పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి మాటలపై వైసిపి సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఇరుపక్షాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. మండలి ప్రతిపక్ష నేత బత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో శాంతిభద్రతలు సక్రమంగా లేవని ఉప ముఖ్యమంత్రి సైతమే చెప్పారని తెలిపారు. సభ్యుల ప్రశ్నకు సూటిగా సమాధానం చెప్పకుండా రాజకీయ ఉపన్యాసం చేస్తున్నారని అన్నారు. రాజకీయ కోణంలో మంత్రి సమాధానం చెప్పారని, ఇందుకు నిరసనగా ఈ ప్రశ్నకు తాము వాకౌట్ చేస్తున్నట్లు బయటకు వెళ్లారు. పవన్‌కల్యాణ్ వ్యాఖ్యలను మండలి ప్రతిపక్షనేత వక్రీకరిస్తున్నారని టిడిపి సభ్యులు యనమల రామకృష్ణుడు అన్నారు.

**మంత్రిపై చైర్మన్ అసహనం**

హోంమంత్రి వ్యాఖ్యలపై ఛైర్మన్ మోషేను రాజు అసహనం వ్యక్తం చేశారు. వైసిపి సభ్యులు వాకౌట్ చేస్తున్న సమయంలో దమ్ముంటే సభలో కూర్చుంటే తాను సమాధానం చెబుతానని మంత్రి అనిత అన్నారు. బాధ్యతగల మంత్రిగా ఉండి దమ్ము, ధైర్యం అంటూ మాట్లాడటం సరికాదని అనితపై ఛైర్మన్ అసహనం వ్యక్తం చేశారు. మంత్రులు, సభ్యుల ప్రశ్నకు సంబంధించిన అంశాలు మాత్రమే మాట్లాడాలని అన్నారు.

**మీటర్లు బిగించే ప్రసక్తే లేదు : మంత్రి గొట్టిపాటి రవి**

రైతుల వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లను బిగించే ప్రసక్తే లేదని టిడిపి సభ్యులు భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. గత ప్రభుత్వం చేపట్టిన అవకతవక విధానాల వల్ల డిస్కమ్‌లపై విపరీతమైన భారం పడిందని చెప్పారు. రామ్‌గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు బిగింపు ప్రక్రియలో వేలకోట్ల కుంభకోణం జరిగిందన్నారు. దక్షిణ ప్రాంత పంపిణీ సంస్థ పరిధిలో మీటర్లు బిగించకుండానే బిగించినట్లు బిల్లులు మంజూరు చేశారని విమర్శించారు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల కారణంగా విద్యుత్ సంస్థలపై రూ. 1.29 లక్షల కోట్ల భారం పడిందని మంత్రి గొట్టిపాటి అన్నారు. ప్రతియేటా విద్యుత్ వినియోగదారులు 5–6 శాతం పెరుగుతున్నా ఒక్క మెగావాట్ విద్యుత్‌ను కూడా జగన్ ప్రభుత్వం కొత్తగా ఉత్పత్తి చేయలేదన్నారు.

## ఎందరు పిల్లలున్నా పోటీ చేయొచ్చు

(మొదటి పేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ఏరియా) ఆయుర్వేదిక్, హోమియోపతి మెడికల్ ప్రాక్టీషనర్స్ రిజిస్ట్రేషన్ (అమెండ్‌మెంట్) బిల్లు–2024, ఆంధ్రప్రదేశ్ మెడికల్ ప్రాక్టీషనర్స్ రిజిస్ట్రేషన్ (అమెండ్‌మెంట్) బిల్లు–2024ను వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రవేశపెట్టారు. శాసనసభలో 7 బిల్లులు ప్రవేశపెట్టగా, అందులో ఐదు పాసయ్యాయి. రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ విజ్ఞప్తి మేరకు ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ గ్రాబింగ్ (ప్రొహిబిషన్) బిల్లు–2024ను వాయిదా వేస్తున్నట్లు స్పీకరు అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ కో–ఆపరేటివ్ సొసైటీస్ (అమెండ్‌మెంట్) బిల్లు–2024ను వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు సభలో ప్రవేశపెట్టారు. మెడికల్ బిల్లులను ప్రవేశపెట్టే సందర్భంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, కుష్టు వ్యాధితో పాటు ఇతర అంశాలతో ప్రభావితమయ్యే వ్యక్తుల పట్ల వివక్షను నిర్మూలించడానికి జాతీయ మానవహక్కుల కమిషన్ %–% 2022 జనవరి 14న సమగ్ర సలహాను ఇచ్చిందన్నారు. కుష్టు వ్యాధితో ప్రభావిత వ్యక్తుల పట్ల వివక్షను చూపుతున్న 97 చట్టాలను నిర్ణీత కాలపరిమితితో సవరించాలని సిఫార్సులు చేసిందన్నారు. అందులో రాష్ట్రానికి సంబంధించి కుష్టు వ్యాధితో ప్రభావితమయ్యే వ్యక్తుల పట్ల వివక్షను ముగింపు పలకడానికి నిర్ణీత కాలపరిమితితో చట్టాలను సవరించేందుకు చర్యలను ప్రారంభించాలని ఎన్‌హెచ్‌ఆర్‌సి కోరిందని సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఎపి వైద్య వృత్తిదారుల రిజిస్ట్రీకరణ చట్టం–1968 ప్రధానంగా పేర్కొన్న నిబంధనల నుంచి 'చెవిటి, మూగ, కుష్టు రోగి' అనే పదాలను తొలగించడానికి ఈ చట్టాన్ని సవరించాలని సిఫార్సు చేస్తుందన్నారు.

## అన్నదాన ప్రభువే శరణం అయ్యప్ప..

**పత్తికొండ -సూర్య వాస్తవం:** నలభై ఐదు రోజులు ఎంతో భక్తి శ్రద్ధలతో, నియమ నిష్టలతో అయ్యప్ప మాలలు ధరించిన అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం అదృష్టంగా భావిస్తున్నామని దాతలు మణికంఠ స్వామి, శుభ గంగా వాటర్ ప్లాంట్ యజమాని సుధాకర్ గౌడ్



తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .....అయ్యప్ప స్వామి దయ ఎల్లప్పుడూ మా కుటుంబ సభ్యులపై ఉండాలని వేడుకున్నారు. అయ్యప్ప ఆశీస్సులతో ప్రతియేటా అయ్యప్పలకు అన్నదానం చేస్తున్నామని పేర్కొన్నారు.

# ఔట్సోర్సింగ్ ఉద్యోగుల విలీనంలో భారీ అవినీతి



- గత ప్రభుత్వ హయంలో వైసిపి నేతల అండ దండలతో భారీ అక్రమాలు
- అనంతపురం మెడికల్ కళాశాల ఔట్సోర్సింగ్ ఉద్యోగుల అక్రమ విలీనం పై విచారణ కు ఆదేశాలు జారీ
- 164 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల లో కొంతమందికి రోస్టర్ పాయింట్లు, ఆర్డర్ కాపీ లు లేకుండా అక్రమంగా విలీనం.
- 33 మంది ల్యాబ్ టెక్నీషియన్ లు మరియు 131 మంది ఇతర ఔట్ సోర్సింగ్ సిబ్బంది విలీనం లో ప్రభుత్వ నియమాల ఉల్లంఘన
- అప్కాస్ విలీనం ప్రక్రియ నియమాలు పాటించకుండా అడ్డదారిలో కొందరిని అప్కాస్ లోకి విలీనం.
- లక్షల్లో చేతులు మారినట్లు ఊహాగానాలు వ్యక్తం
- పదుల సంఖ్యలో అవుట్సోర్సింగ్ సిబ్బంది అడ్డదారిలో విలీనం
- వీరిని తప్పుడు మార్గం లో కాంట్రాక్టు లోకి విలీనం చేయడానికి తిరిగి ప్రయత్నాలు
- లక్షల్లో డబ్బు వసూలుకు పాల్పడి అధికారులకు ఇచ్చినట్లు ముగ్గురు ఉద్యోగులపై ఆరోపణలు వ్యక్తం
- పాయింట్లు, ఆర్డర్ కాపీలు, విలీనం ప్రక్రియ లో వున్న కళాశాల యంత్రాంగం పై విచారణ జరిగితే పూర్తి అక్రమాలు బయటపడే అవకాశం
- 15 రోజులలో నివేదిక సమర్పించాలని డీ.ఎం.ఈ ఆదేశాలు జారీ

**అనంతపురం వైద్యం -సూర్య వాస్తవం**

అనంత వైద్య కళాశాల మరియు ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆప్కాస్ లోకి విలీనం చేసిన ప్రక్రియలో గత వైసీపీ ప్రభుత్వం లో పెద్ద ఎత్తున అక్రమాల జరిగినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే ప్రభుత్వ వైద్య కళాశాల లో స్టోర్ కీపర్లు , ల్యాబ్ టెక్నీషియన్ ( ల్యాబ్ అసిస్టెంట్లు) సిబ్బంది , రికార్డు అటెండర్ , స్వీపర్స్ , వంటి మొదలగు 164 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారు వీరిలో 30 మంది ల్యాబ్ టెక్నీషియన్ ( ల్యాబ్ అసిస్టెంట్లు) పనీచేస్తున్నారు. గత ప్రభుత్వ హయం లో అప్కాస్ లోకి విలీనం చేసే ప్రక్రియలో ప్రభుత్వ నియమాలు మరియు అప్కాస్ నియమాలు ఉల్లంఘించి రోస్టర్ పాయింట్లు, ఆర్డర్ కాపీలు లేకుండా అనధికార వ్యక్తులకు అడ్డగోలుగా కాసులకు కక్కుర్తిపడి వైసిపి నేతల అండదండలతో ప్రభుత్వ నియమాలు ఉల్లంఘించి కొంతమందిని అప్కాస్ లోకి విలీనం చేయడం జరిగింది. దీనికోసం గతంలో కళాశాల యంత్రాంగం కు లక్షల్లో ముడుపులు చెల్లించినట్లు ఊహాగానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదే తరుణంలో వీరిలో 30 మంది ల్యాబ్ అ ల్యాబ్ టెక్నీషియన్ లను మరియు 133 మంది ఇతర ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను కాంట్రాక్టు లోకి విలీనం చేయడానికి ఒక్కొకరి నుండి లక్షల్లో డబ్బు వసూలుకు పాల్పడినట్లు కొందరి ఉద్యోగులపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి . అనంతపురం మెడికల్ కళాశాల యంత్రంగం కు కూడా భారీ ముడుపులు చెల్లించి వీటి ఫైల్స్ ను ప్రభుత్వానికి పంపినట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వం హయం లో జరిగిన ఈ అక్రమాలపై ఇటీవల ఓ ఫిర్యాదు దారుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కి మరియు నారా లోకేష్ , డిప్యూటీ సిఎం, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్, డీ.ఎం.ఈ. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యాలయం కు ఫిర్యాదు చేయడం జరిగింది.వీటిపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. దీనిపై సిఎం కార్యాలయం నుండి స్పందించిన అధికారులు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఇటీవల డీఎం.ఈ డా. నరసింహన్ స్పందించి విచారణ జరపాలని విజిలెన్స్ కు ఆదేశాలు జారీ చేశారు. మరియు 15 రోజులలో విలీనం ప్రక్రియ లో జరిగిన అక్రమాలు రోస్టర్ పాయింట్లు, ఆర్డర్ కాపీ లు, తో పూర్తి వివరాలు నివేదికలు సమర్పించాలని అనంతపురం ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ కు ఆదేశాలు జారి చేశారు.త్వరలో చర్యలు చేపడతామని తెలిపారు. ఇది ఇలా వుండగా ఇటీవలే జిల్లా కలెక్టరు మరియు మేజిస్ట్రేట్ కూడా దీనిపై విచారణ జరపాలని ఆదేశించడం తెలిసినదే. కానీ నేటి వరకు ఎటువంటి విచారణ మరియు రోస్టర్ పాయింట్లు పరిశీలనలు జరపకుండా అక్రమాలు బయటకు రాకుండా జాప్యం చేస్తుంటే కొంతమంది మెడికల్ కళాశాల సిబ్బంది ప్రయత్నాలు చేస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. విచారణ పారదర్శకంగా జరిపి ఆప్కాస్ విలీనం నియమాలు ఉల్లంఘించి నా అధికారులపై చర్యలు తీసుకుంటూ , అర్హులైన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించి, అక్రమ మార్గంలో అవుట్సోర్సింగ్ లోకి వీలనం అయిన ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు దారుడు కోరుతున్నాడు. ఇప్పటికైనా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు యంత్రాంగం స్పందించి చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.

## కడప పెద్ద దర్గా ఉరుసు ఉత్సవాళ్లకు రామ్ చరణ్



**కడప-సూర్య వాస్తవం ప్రతినిధి:** కడప పెద్ద దర్గా ఉత్సవాళ్లకు ముఖ్య అతిధి గా విచ్చేసిన గ్లోబల్ స్టార్ రాంచరణ్ కు ఘనంగా స్వాగతం లభించింది. పెద్ద దర్గా పీఠాధిపతి సయ్యద్ ఆరిఫ్ల హుసేని రామ్ చరణ్ కు సమాధి దగ్గర దర్గా సంప్రదాయం ప్రకారం తలకు తలపకు కట్టి ఆయనకు దర్గా పీఠాధిపతి సమాధి పైన పూల చాదర్ సమర్పించి రామ్ చరణ్ కు ఆశీర్వదించడం జరిగింది. దర్గా ఉన్న సమాధులకు పూల చాదర్ సమర్పించారు ఆ తర్వాత దర్గా గురించి ఆయనకు వివరంగా వివరించడం జరిగింది. రామ్ చరణ్ వెంట టిడిపి జనసేన నాయకులు, పెద్ద దర్గా సెక్రెటరీ, దర్గా ప్రతినిధి అమీర్ మరియు దర్గా సంబంధించిన వాలంటీర్స్ మరియు శిష్యులు పాల్గొన్నారు. అలాగే శ్రీ విజయ దుర్గా దేవి ఆలయంలో రామ్ చరణ్ పూజలు చేశారు.



## దీపోత్సవం జ్ఞాన జ్యోతులు వెలిగించాలి

- కుర్తాళం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సిద్దేశ్వరానంద భారతీ స్వామి స్వామిజీ
- తిరుపతిలో వేడుకగా కార్తీక దీపోత్సవం



**తిరుపతి-సూర వాస్తవం:** వైష్ణవం, శైవం, శాక్తేయం తదితర సర్వ సంప్రదాయాలకు కార్తీకమాసం శ్రేష్టమైనదని, ఈ మాసంలో దైవ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వందల రెట్లు అధికంగా ఫలితం కలుగుతుందని కుర్తాళం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సిద్దేశ్వరానంద భారతీ స్వామి స్వామిజీ ఉద్ఘాటించారు. టీటీడీ పరిపాలనా భవనంలోని మైదానంలో సోమవారం రాత్రి అత్యంత వైభవంగా కార్తీక మహాదీపోత్సవం నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తులు హాజరై సామూహిక దీపారాధన చేశారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ సిద్దేశ్వరానంద భారతీ స్వామి స్వామిజీ అనుగ్రహ భాషణం చేస్తూ దీపాన్ని వెలిగిస్తే మనలోని అజ్ఞానం అనే అంధకారం తొలగి జ్ఞానం అనే వెలుగు ప్రకాశిస్తుందన్నారు. పవిత్రమైన కార్తీక మాసంలో టీటీడీ ఆధ్వర్యంలో దీపోత్సవం నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. శివ కేశవుల వైశిష్ట్యం, దీపం ప్రాముఖ్యత, దీపారాధన వల్ల అజ్ఞానమనే చీకటిని పారద్రోలి ప్రజల హృదయాల్లో ఆధ్యాత్మిక జ్ఞానదీపాలు వెలిగించాలని శ్రీ వేంకటేశ్వర స్వామివారిని ఈ సందర్భంగా ప్రార్థిస్తున్నానని చెప్పారు. దైవనామాన్ని జపిస్తే దీర్ఘాయువు కలుగుతుందన్నారు. దీపోత్సవంలో పాల్గొన్న భక్తులందరికీ శ్రీనివాసుని కటాక్షం కలగాలని స్వామీజీ ఆకాంక్షించారు. ముందుగా ఎస్వీ వేద విశ్వవిద్యాలయం వేదపండితులు యతి వందనం, వేదస్వస్తి అనంతరం దీప ప్రాశస్త్యాన్ని తెలియజేశారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి, శ్రీ చతుర్భుజ మహాలక్ష్మి అమ్మవారికి తిరుమల శ్రీవారి ఆలయ అర్చకులు వైఖానస ఆగమశాస్త్రబద్ధంగా విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, శ్రీనివాసర్చన నిర్వహించారు. ఎస్వీ వేద విశ్వవిద్యాలయం పండితులు విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం చేశారు. ఆ తర్వాత అర్చక స్వాములు శ్రీ మహాలక్ష్మి పూజ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్వీ సంగీత, నృత్య కళాశాల ఆధ్వర్యంలో ప్రదర్శించిన నృత్య రూపకం భక్తులను ఆద్యంతం ఆకట్టుకుంది. భక్తులతో దీప మంత్రం మూడు సార్లు పలికిస్తూ సామూహిక లక్ష్మీ నీరాజనం సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులందరూ ఒక్కసారిగా చేసిన దీపారాధనతో మైదానం వెలుగుతో నిండిపోయింది.

## వైభవంగా అంబలం పూజ



**తవణంపల్లి-సూర్య వాస్తవం:** తవణంపల్లి మండలం అరగొండ గ్రామ పంచాయతీకి చెందిన నల్లపరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో అంగరంగ వైభవంగా ఆదివారం రాత్రి అయ్యప్ప స్వామి భక్తులు గురు స్వామి, బాలయ్య,మూర్తి, శశి, కార్తీక్,వరుణ్ కుమార్, గౌతమ్,సెంథిల్, బాబు, శంకర్, చందు,గోపి,లవన్, తేజ,హరి, హరీష్, పలువురు అయ్యప్ప స్వామి భక్తులు అంగరంగ వైభవంగా అంబల పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప స్వామి భక్తులు 41 రోజు భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమం నిర్వహించారు. అంగరంగ వైభవంగా స్వాముల వారు వేదమంత్రాలు చదివి పూజా కార్యక్రమం చేపట్టారు. అంబల పూజ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్పందనలో తహాశీల్దారుకు వినతులు



**బంగారుపాళ్యం-సూర్య వాస్తవం:** బంగారుపాళ్యం మండల పరిధిలోని తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం స్పందనలో తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్‌కు మండలంలోని పలు రెవిన్యూ సమస్యలపై అర్జీదారులు వినతిపత్రం అందించారు. స్పందన కార్యక్రమంలో సుమారు మండలం నుండి 23 అర్జీల వరకు అందినట్లు, వీటిలో ఎక్కువగా బర్త్ సర్టిఫికెట్లు కావాలని కొంతమంది, రెవిన్యూ సమస్యలపై కొంతమంది అర్జీలు సమర్పించుకున్నారు. వీటిపై స్పందించిన తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ త్వరితగతిన సమస్యలను పరిష్కరిస్తామని, సమస్యల పరిష్కారం కోసం వీఆర్వోలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని ఆయన వివరించారు. ప్రజల నుండి వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఏ ఒక్క సమస్య పెండింగ్లో ఉండరాదని వీఆర్వోలకు సూచించారు.

## అంబేద్కర్ భవన్ నిర్మాణానికి స్థలం కేటాయించండి



**చిత్తూరు-సూర్య వాస్తవం:** ఐరాల మండల పరిధిలోని కాణిపాక పరిసరాల్లో ఉన్న ఖాళీ భూమిలో ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరుపై అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని స్థానిక దళిత నాయకులు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఐఏఎస్ ని ఈరోజు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఐఏఎస్ వెంటనే సాంఘిక సంక్షేమ జాయింట్ డైరెక్టర్ ని పిలిచి భవన నిర్మాణానికి స్తల పరిశీలన చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఇదే విషయంపై పూతలపట్టు నియోజకవర్గ శాసనసభ్యులు డా.మురళీమోహన్ కి, మండల ఎమ్మార్వో ని త్వరలో కలిసి విన్నవించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక దళిత నాయకులు నటరాజ్, బొమ్మసముద్రం సర్పంచ్ రఘు, అవార్డు రవి, జనసేన నాయకులు ఎం మహేష్ స్వేరో, దళిత ప్రజా వేదిక ధనంజయ, మాజీ సర్పంచ్ రామ చంద్రయ్య, కుమార్, నగేష్, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**చిత్తూరు - సూర్య వాస్తవం :** చిత్తూరు జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా అర్జీ దారుల నుండి ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి, ట్రైనీ కలెక్టర్ హిమవంశీ, డిఆర్ఓ కె. మోహన్ కుమార్, చిత్తూరు ఆర్ డి ఓ శ్రీనివాసులు ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తున్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమానికి వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# సమన్వయంతో నిర్మాణ పనులు వేగవంతం చేయండి

### - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు-సూర్య వాస్తవం:** పాడి పశువుల సంక్షేమానికి చేపట్టిన గోకులం షెడ్ల నిర్మాణంలో పురోగతి తక్కువగా ఉండడం పై పశుసంవర్ధక శాఖ ఏడీలు, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీడీలు ఏపీఓ ల పనితీరుపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అసహనం వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో గోకులం షెడ్ల నిర్మాణ పురోగతి పై పశుసంవర్ధక శాఖ ఏడీలు ఎన్ఆర్ ఈజీఎస్ ఏపీ డి లు, ఏపీఓ లు తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పాడి పశువుల పెంపకానికి అనువుగా గోకులం షెడ్ల నిర్మాణం ను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత అంశంగా చేపట్టిందని, ఈ కార్యక్రమాన్ని సజావుగా క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు పశు సంవర్ధక శాఖ అధికారులు, ఏపీడీలు, ఏపీఓ లు సమన్వయంతో పనిచేసి మండలాలకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. కొన్ని మండలాలలో మార్కింగ్ చేసి పనులు ప్రారంభించక పోవడం, మరికొన్ని మండలాలలో షెడ్ల నిర్మాణం పూర్తయిన బిల్లులు అప్లోడ్ చేయకపోవడంపై సంబంధిత అధికారులపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. బిల్లులను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని పదే పదే చెబుతున్నామని ఆ దిశగా అధికారులు ఎందుకు పనిచేయడం లేదన్నారు. మార్కింగ్ చేసిన చోట పనులను వెంటనే ప్రారంభించాలని నాలుగు స్టేజీ ల్లో బిల్లులను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని ఆదేశించారు. పనులు పూర్తయిన వెంటనే ఎం.బుక్ రికార్డు చేసి బిల్లులు అప్లోడ్ చేయాలని నిధుల కొరత లేదని పాడి రైతులకు ఈ విషయంపై అవగాహన పెంచి నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలాపనిచేయాలన్నారు.. మండలానికి మంజూరైన గోకులం షెడ్ ల నిర్మాణంలో నిర్మాణాలు చేపట్టనిచోట అవి రద్దుచేసి ఆసక్తి ఉన్న పాడి రైతులకు మంజూరు చేసేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. గోకులం షెడ్ల నిర్మాణం పై గ్రామసభల ను నిర్వహించి ప్రజా ప్రతినిధుల సమన్వయంతో అవగాహన తీసుకురావాలని ఈ విషయంలో మండల స్థాయిలో గల పశుసంవర్ధక శాఖ సహాయకులను పూర్తిగా భాగస్వామ్యం చేసి రైతులతో స్వయంగా వెళ్లి మాట్లాడి నిర్మాణాలు జరిగేలా మరింత బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. గోకులం షెడ్ల నిర్మాణంలో ఏపీడీలు ఏపీఓ లు మార్కింగ్ చేసిన వెంటనే పనులు ప్రారంభించేలా పూర్తి చేసిన వెంటనే బిల్లులు అప్లోడ్ చేసే విషయంలో కృషి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ హిమ వంశీ,డ్వామా పిడి రవికుమార్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ప్రభాకర్, జిల్లా సిరికల్చర్ అధికారి శోభారాణి ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి

### - జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు



**చిత్తూరు-సూర్య వాస్తవం:** ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్.పి వి.ఎన్. మణికంఠ చందోలు ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలపై న్యాయం పొందేలా నిబద్ధతతో పని చేయాలి. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, నేరుగా ఎస్.పి ని, అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ ఎస్.ఆర్.రాజశేఖర్ రాజు ని మరియు చిత్తూరు డి.ఎస్పీ టి.సాయినాథ్ ని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడమే మా లక్ష్యం అని ఎస్.పి అన్నారు. ఈ ఫిర్యాదులపై తక్షణ చర్య తీసుకొని ప్రజలు న్యాయం పొందేలా చూడాలని సంబంధిత పోలీసు అధికా రులను ఆదేశించారు. పోలీసులు ప్రజలకు అందు బాటులో ఉండి, సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించాల్సిన బాధ్యత ఉంది అని ఎస్.పి మరోసారి గుర్తు చేశారు.

# సచివాలయం ఎదుట ధర్నా





**కణేకల్-సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా కనేకల్ మండలం కనేకల్ పట్టణం నందు సిపిఐ మరియు ఏపీ రైతు కార్మిక సంఘం ఆధ్వర్యంలో కనేకల్ పట్టణం నందు గ్రామ వార్డ్ సచివాలయం నందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం కనేకల్ మండలం సిపిఐ కార్యదర్శి ఎం గౌస్ పీర్ మాట్లాడుతూ కనేకల్ మండలం వ్యాప్తంగా గత ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి గారు ఇంటి స్థలం లేని నిరుపేదలకు పట్టణంలో ఒక సెంటు గ్రామములో ఒకటిన్నర సెంటు స్థలం ఇస్తూ దాని తోడు పట్టాలు మంజూరు చేయడం జరిగింది మంజూరు చేసిన లేఔట్ లో ఆ స్థలంలో ఇంటి నిర్మాణం చేసుకోవాలంటే జగన్ గారు ఇచ్చిన ఆ స్థలం ఇల్లు నిర్మాణం కు ఆ స్థలం సరిపోవడం లేదు దాని తోడుగా ఇల్లు నిర్మాణానికి హౌసింగ్ ద్వారా 1,80,000 వేలు రూపాయలు అమౌంటు పునాదులకే సరిపోతాయి అప్పటి ప్రతిపక్షంలో ఉన్న వంటి నారా చంద్రబాబునాయుడు గారు ఎన్నికల ప్రచారంలో గత ప్రభుత్వం ఇచ్చిన ఆ లేవుట్లలో ఎవరు నిర్మాణాలు చేసుకోకండి మా ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే గ్రామాలలో మూడు సెంట్లు పట్టణంలో రెండు సెంట్లు స్థలం ఇచ్చి పట్టాలు మంజూరు చేస్తామని దాని తోడు ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మాణం కోసం నాలుగు లక్షల రూపాయలు ఇస్తానని నమ్మ పలికారు చెప్పిన మాట ప్రకారం ఐదు కోట్లు జనాభా ఓట్లు వేసి అధికారం చేతికి ఇచ్చారు అధికారంలో వచ్చి ఐదు నెలలు అయింది ఇంతవరకు ఇంటి స్థలం ఊసే ఎక్కడ చెప్పడం లేదు కాబట్టి రాష్ట్ర పార్టీసిపిఐ మరియు కార్మిక సంఘం నాయకుల పిలుపుమేరకు మన రాష్ట్రం అంతట అన్ని గ్రామాలలో ప్రతి ఇంటికి సిపిఐ నాయకులతో ఇంటింటికి వెళ్లి సమాచారం స్వీకరించాలని స్వీకరించిన సమాచారంతో ఇంటి స్థలం లేని నిరుపేదలు ఉన్నారు మరియుస్థలం ఉండి ఇల్లు నిర్మాణం చేసుకోలేని వారు ఉన్నారు వారందరికీ వారి వారి స్థలం కొరకు ఇల్లు నిర్మాణం కొరకు స్వయంగా అర్జీలను తీసుకొని గ్రామ వార్డ్ సచివాలయం అధికారికి సమర్పిం చాలని అర్జీలు సమర్పించిన రోజు నుండి 30 రోజుల లోపు వారు ఇచ్చిన అర్జీలను పరిశీలన చేసి అర్హులైనటి వారికి తక్షణమే పట్టాలు మంజూరు చేయాలి ప్రస్తుత ప్రభుత్వం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇంటి నిర్మాణం కొరకు నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేస్తామని అధికారుల ద్వారా తెలియజేశారు గతంలో ఉన్న రేట్లకు ఇప్పుడు ఉన్న రేట్లకు సిమెంటు కంకర కడ్డీ ఇటకలు ఇసుక ఇలాంటి అనేకమైన సామాగ్రియ ధరలు పెరిగిపోవడం వల్ల నాలుగు లక్షల రూపాయలు సరిపోవు కాబట్టి కనీసం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలి ఇల్లు పూర్తి నిర్మాణం కావాలంటే లబ్ధిదారుడు మరి కొంత అప్పు చేస్తే తప్ప ఇల్లు పూర్తి నిర్మాణం కాదు కావున అన్ని విధాలుగా ప్రభుత్వమే ఆదుకోవాలని సిపిఐ మరియు ఏపీ రైతు కార్మిక సంఘం ఆధ్వర్యంలో అర్జులు సమర్పించడం జరిగింది . కనేకల్ మండల సిపిఐ కార్యదర్శి ఎం గౌస్ పీర్ మండల సహాయ కార్యదర్శి లు1 ముల్లా శర్మ వలి 2 ఎస్ బషీర్ అహ్మద్ ఏపీ కార్మిక సంగం మండల కార్యదర్శి డి చంద్ర హుస్సేన్ కనేకల్ పట్టణ ఇంచార్జ్ జిఎం భాష కనేకల్ పట్టణ సహే కార్యదర్శి హనుమేష్ ఇన్సాఫ్ కమిటీ ఎజుకుటి నంబర్స్1 కాకిడి జిలాన్ కనేకల్ మైనార్టీ కార్యదర్శులు 1 పి హసేన్ 2 నూర్ భాషా 3 రిజ్వాన్ భాషా 4 మన్సూర్ 5 పి నిజం సాబ్ 6 ఎం సైఫుల్ల మరియు ఎన్ ఐ ఎఫ్ డబ్ల్యూ మండల కార్యదర్శి ఎస్ ఆబిదాబి సహాయ కార్యదర్శిలు ఎం శర్మాస్ బి లలిత కోశాధికారి పి హసీనా ఇతర మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి



**చిత్తూరు-సూర్య వాస్తవం:** రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లో ఉన్నటువంటి అర్హత గల నిరుపేదలకు ఇండ్ల స్థలాలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు పిలుపు మేరకు సోమవారం ఉదయం చిత్తూరు నగరంలోని 47వ డివిజన్ సచివాలయంలో సిపిఐ నాయకులు కే.మణి, కే.రమాదేవి నాయకత్వంలో నిరసన తెలిపి వార్డు సచివాలయం అడ్మిన్ జానకిరామన్ కి అర్జీలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజు మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలను మంజూరు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారం కూటమి ప్రభుత్వం జిల్లావ్యాప్తంగా అర్హత కలిగిన ప్రతి నిరుపేదలకు రాజకీయాలకు అతీతంగా, కుల మతాలకు అతీతంగా రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఇంటి నిర్మాణానికి కావలసిన మెటీరియల్ ధరలు పెరిగినందున ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వం ఐదు లక్షలు పెంచి గృహ నిర్మాణానికి మంజూరు చేయాలని అలాగే సిమెంటు, ఇసుక, ఇనుము, కంకర ఉచితంగా ప్రభుత్వమే సరఫరా చేయాలని నిర్మాణం చేపట్టిన కాలనీలో సిసి రోడ్లు, విద్యుత్తు, త్రాగునీరు డ్రైనేజీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కె.మణి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.రమాదేవి, డి హెచ్ పి. ఎస్. జిల్లా అధ్యక్షులు వి. దామోదరం నాయకులు చాంద్ బాషా, లతా రెడ్డి, ప్రియ, కలయివాని కలై వాణి తోపాటు చిత్తూరు నగరంలోని గంగనపల్లి సచివాలయంలో ఎం. విజయ్ కుమార్ నాయకత్వంలో, పుంగునూరు నియోజకవర్గం కె. రామమూర్తి నాయకత్వంలో, పూతలపట్టు నియోజకవర్గం కే. విజయ గౌరీ నాయకత్వంలో అర్జీలు సమర్పించారు.

## పట్టాలు మంజూరు చేయాలని గిరిజనుల వినతి



**చిత్తూరు-సూర్య వాస్తవం:** సోమవారం జిల్లా కలెక్టరేట్ నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిస్కార వేదిక కార్యక్రమంలో లో బాగంగా సోమవారం ఉదయం సోమల, చౌడేపల్లి, పెద్దపంజాణి మండలాలకు చెందిన గిరిజన రైతులు మా తాతల కాలం నుండి (గత 35 సంవత్సరాలు) మేము వ్యవసాయ చేసుకొని జీవిస్తున్నామని 2005 అటవీ హక్కుల చట్టం ప్రకారం మేము సాగు చేసుకుంటున్న వ్యవసాయ భూములకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు మంజూరు చేయాలని ఇ.క్రిష్ణయ్య, జి.మునిరత్నం, జి.రాజమ్మ, జి. సుబ్బరాజు, గిరిజనుల సంఘం ప్రధాన కార్యదర్శి, వై.వసంతమ్మ, వెంకటరమణ, ఇ.రాజశేఖర్, సంఘం కోశాధికారి, చిన్నయ్య, గిరిజన రైతులు కోరుతూ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి కి సమస్యల అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సంబందించిన మండల తహశీల్దార్ కు ఫోన్ ద్వారా సంబంధించి భూములను పరిశీలించాలని ఆదేశించారు. మీకు తగు న్యాయం చేస్తామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వారికి చూచించారు.

## పకడ్బందీగా ఆర్బీఎస్కే స్క్రీనింగ్ పరీక్షలు

### - కమిషనర్ పి.నరసింహ ప్రసాద్



**చిత్తూరు-సూర్య వాస్తవం:** చిత్తూరు నగర పాలక పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యార్థులకు ఆర్బీఎస్కే స్క్రీనింగ్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ చెప్పారు. సోమవారం సాయంత్రం నగరపాలక కార్యాలయంలో ఆర్.బి.ఎస్.కే (రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం) ద్వారా వ్యాధి నిర్ధారణ స్క్రీనింగ్ పరీక్షల నిర్వహణపై అర్బన్ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యదర్శులు, అంగన్వాడి సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు.. నగరపాలక పరిధిలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లోని 0-18 సంవత్సరాల విద్యార్థులను పరీక్షించాలన్నారు. ప్రతి విద్యార్థికి సంబంధించి డిఫెక్ట్స్ అట్ బర్త్, డీసీజస్, డెఫిషియన్సీ, డెవలప్మెంట్ డిలేస్ అంశాలపై నిర్దేశించిన పరీక్షలతో స్క్రీనింగ్ చేయాలన్నారు. ఏదైనా ఆరోగ్య సమస్యలు గుర్తించిన వెంటనే పూర్తి వివరాలతో డీఈఐసీ కి పంపాలన్నారు. స్క్రీనింగ్ పరీక్షల నిర్వహణపై నగరపాలక ఆరోగ్యాధికారి డా.లోకేష్ అవగాహన కల్పించారు. సమావేశంలో సహాయ కమిషనర్ ఎ.ప్రసాద్, సీడీపీవో సునంద పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు

# ఉచిత విద్య అందించాలి




**పలాస-సూర్య వాస్తవం:** శ్రీకాకుళం ఎ.ఐ.ఎస్.ఎఫ్. 20 వ జిల్లా మహాసభను పలాసలో వందలాది విద్యార్థులతో భారీ ర్యాలీ, కాశీబుగ్గ బస్టాండ్ నుంచి కీర్తన ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం ఎ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవి అధ్యక్షతన నిర్వహించిన సభలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు మాట్లాడుతూ పొత్తిళ్లలోనే పిడికిలి బిగించి దేశ స్వాతంత్రం కోసం పోరాడిన ఏకైక విద్యార్థి సంఘం ఎ.ఐ.ఎస్.ఎఫ్ అన్నారు. 89 సంవత్సరాలుగా పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించాలని , అందరికీ సమానమైన విద్యా విధానం కావాలని పోరాటాలు కొనసాగిస్తూనే ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం వలన పేదలకి విద్య అందని ద్రాక్ష లాగా తయారవుతుందని, ఇప్పటికే రేసనలైజేషన్ పేరుతో దేశవ్యాప్తంగా అరవై వేల ప్రభుత్వ పాఠశాలలను హైస్కూల్లో విలీనం చేయడం జరిగిందని దీనివలన లక్షలాది మంది విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఏర్పడిందన్నారు. కేంద్ర విశ్వవిద్యాలయాలలో, జాతీయ విద్యా సంస్థల్లో వచ్చే విద్యా సంవత్సరం నుండి సీట్ల సంఖ్యను కుదించి వేయడం వలన ఉన్నత విద్య మరింత ఖరీదుగా తయారవుతుందన్నారు. సుమారుగా 70 వేల మంది ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులు జీవో నెంబర్ 77 వలన ఉన్నత పీజీ విద్యకు దూరమవుతున్నారని, గతంలో యువగళం పాదయాత్రలో నేటి విద్యాశాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ జీవో నెం 77 ను రద్దు చేస్తానని హామీ ఇచ్చారని, ఇచ్చిన మాట మీద నిలబడి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పెండింగ్ లో ఉన్న మెస్, కాస్మటిక్ చార్జీలను విడుదల చేయాలని అన్నారు. విద్యా ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ కాషాయీకరణ కు వ్యతిరేకంగా, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం రాబోయే రోజుల్లో సమరశీల పోరాటాలకు సన్నద్ధమవుతున్నామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశానికి అతిథిలుగా మాజీ ఎ.ఐ.ఎస్.ఎఫ్ నాయకులు ముద్దాడ యుగంధర్ ఉన్నత విద్యారంగంలో జరిగే అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు మౌలిక వసతులు కల్పన కోసం, పోరాటాలకు సిద్ధం కావాలని, యూనివర్సిటీ కేంద్రాలలో విద్యార్థుల హక్కులు కాపాడడం కోసం ఏఐఎస్ఎఫ్ ముందుండే పోరాటాలు నడుపుతున్నది , పోరాటాల సిద్ధం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో, జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవి ఏఐఎస్ఎఫ్ నాయకులు రాము, సూర్య, విజయ్, గుణశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం పట్టణ కార్యదర్శిగా నక్కి శ్రీకాంత్ ఎన్నిక




**డోన్- సూర్య వాస్తవం:** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం పార్టీ పట్టణ మూడవ మహాసభల్లో పట్టణ కార్యదర్శిగా నక్కి శ్రీకాంత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏ. నాగరాజు తెలిపారు. సోమవారం పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలే పరిష్కారంగా సిపిఎం పార్టీ ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందని వారు, తెలిపారు. మున్సిపాలిటీ గా ఏర్పడినప్పటి నుంచి వార్డులు పెరిగాయి కానీ ప్రజా సమస్యలు పరిష్కారం కాలేదని మున్సిపల్ అభివృద్ధి కాలనీలో ఏమాత్రం కనపడటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సిసి,రోడ్లు,కాలువలు, తాగునీరు,విద్యుత్ స్తంభాలు లేని వార్డులు ఉన్నాయంటే మున్సిపాలిటీ ఏమాత్రం అభివృద్ధి చెందిందో అర్థమవుతుందని వారు ఎద్దేవా చేశారు. పట్టణ ప్రజల వేసవి కాలంలో నీటి సమస్య పరిష్కారానికి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులు ఉన్నత చదువులకై ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా పాలిటెక్నిక్, నర్సింగ్,ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేయాలని, జిల్లా కేంద్రానికి ఆర్టిసి ఎక్స్ప్రెస్ బస్ సౌకర్యంకనిపించాలని,జిల్లా కేంద్రానికి వెళ్లే రైలు సమయాన్ని మార్పు చేయాలని,ప్రభుత్వ వైద్యశాలలో పెండింగ్ పనులు పూర్తి చేసి ఖాళీగా ఉన్న వైద్య మరియు సిబ్బంది పోస్టు భర్తీ చేసి అత్యవసర సేవలు అందజేయాలని,రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించి పూర్తి చేయాలని, గత ప్రభుత్వంలో మంజూరైన కేంద్రీయవిశ్వవిద్యాలయాన్ని, ఏర్పాటుచేయాలని, మహిళ జూనియర్,డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, దళారీ వ్యవస్థ నుంచి కాపాడేందుకై రైతు బజార్ ఏర్పాటు చేయాలని, ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి పక్కా ఇళ్లు నిర్మించాలని, పట్టణంలోని విద్యార్థి,యువజన,మహిళా,కార్మిక సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని తీర్మానించినట్లు తెలిపారు. అనంతరం నూతన సిపిఎం పార్టీ పట్టణ కమిటీని ఎన్నుకున్నట్లు పట్టణ కార్యదర్శిగా నక్కి శ్రీకాంత్ తో పాటు 13 మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా పార్టీ సభ్యులు ఎన్నుకున్నట్లు ప్రకటించారు ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కోయిలకొండ నాగరాజు, సీనియర్ నాయకులు కొండయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

## చిరుత దాడిలో 66 గొర్రె పిల్లల మృతి



**నార్పల-సూర్య వాస్తవం:** సింగనమల మండలం గోవిందరాయని పేట వద్ద చిరుత దాడిలో 66 గొర్రె పిల్లలు మృతి చెందినట్లు గొర్రెల కాపర్లు తెలిపారు. సింగనమల మండలం సింగనమల గ్రామ శివారులో గోవిందరావుపేట గ్రామ రహదారి కి దగ్గర సోమవారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో చిరుత పులి గొర్రె పిల్లల గొంతు కొరికి చంపివేసినదన్నారు. ఈ సంఘటన లోమొత్తము 66 గొర్రె పిల్లలు మృతి చెందటంతో సదరు గొర్రె పిల్లల యజమానులు నాగలాపురం విజయ్ కుమార్ ఎర్రి కల నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ ఆర్థిక నష్టానికి చేయూత అందించి ఆదుకోవాలన్నారు.

## అసెంబ్లీ దృష్టికి గిరిపుత్రుల సమస్యలు




**పాతపట్నం-సూర్యవాస్తవం:** పాతపట్నం నియోజవర్గం మెలియపుట్టి మండల కేంద్రంగా ఐ.టి.డి.ఏను ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ప్రస్తావించారు. అలాగే సరైన రహదారులు లేక ప్రసవ వేదన, అనారోగ్యం పాలైతే నేటికీ డోలీలపైనే ఆధార పడుతున్నారని ప్రస్తావించారు. వెనుకబడిన నియోజకవర్గం కావడంతో నిధులు వెచ్చించి ఆదుకోండి అని అన్నారు. సరైన వైద్య సదుపాయాలు లేక ప్రక్కన ఉన్న ఒడిస్సా లేదా 80 కిలోమీటర్ల జిల్లా కేంద్రానికి వెళ్లవలసి వస్తుందని, అసెంబ్లీ లో తన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాల పునర్విభజనతో ఐ.టీ.డీ.ఏ ను కోల్పోయామని, అత్యధికంగా గిరిజనులు ఉండే పాతపట్నం నియోజకవర్గంలో ఐ టి డి ఏ ను ఏర్పాటు చేయాలని పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావించారు. అలాగే మెరుగైన వైద్యులు సేవలు కోసం పాతపట్నం లో ఉన్న ప్రభుత్వాసుపత్రిలో సాంకేతిక పరికరాలు ఏర్పాటు చేయాలన్నారు. అధిక మొత్తంలో నిధులు విడుదల చేసి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

## స్పందనలో విద్యార్థుల వినతులు




**పలాస-సూర్య వాస్తవం:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్.) వికేంద్రీకరణ లో భాగంగా జిల్లా కలెక్టర్ వారి ఆదేశముల మేరకు పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పట్టణ మరియు పల్లె ప్రాంతాలకు చెందిన ప్రజలు, విద్యార్థుల నుంచి పలు అర్జీలు వచ్చినవి. ముఖ్యంగా పట్టణ, గ్రామీణ ప్రాంత విద్యార్థుల నుంచి "అపార్" కార్డులో పుట్టిన తేది, ఆధార్ కార్డు మొదలగు డాక్యుమెంట్ లలో మార్పులు చేర్పులు విషయమై 36 అర్జీలు రావడం జరిగినది. అదేవిధంగా క్రొత్త పెన్షన్లు, రేషన్ కార్డులు కొరకు మరియు టిడ్కో ఇండ్ల సమస్యలు పరిష్కారము కొరకు 24 అర్జీలు అందినట్లుగా మున్సిపల్ కమిషనర్ నడిపెన రామారావు పత్రికా ప్రకటనలో తెలియజేసారు.

## నిరంజన్ కుటుంబంపై దాతలు దయచూపండి



**పలాస-సూర్య వాస్తవం:** శ్రీకాకుళం జిల్లా, పలాస మున్సిపాలిటీ పరిధి ఉల్లాస పేట, శ్రీనివాస్ నగర్ కు చెందిన బైక్ మెకానిక్ కింతాడ నిరంజన్ (42)కు తేదీ. 08-10-2024 న బైక్ యాక్సిడెంట్ లో ఎడమ కాలు మరియు చెయ్యి విరిగిపోయాయి. ఇతనికి భార్య కింతాడ జయలక్ష్మి (36), ముగ్గురు పిల్లలు ధనుంజయ్ (16), యశ్వంత్ (14), మోహిత్ (12) ఉన్నారు. పిల్లలు ప్రస్తుతం పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్నారు. కుటుంబ పోషణ చూసుకోవలసిన నిరంజన్ మంచం పట్టడంతో, ఆయన భార్య జయలక్ష్మి ఇంటిని, చదువుకునే పిల్లలను మరియు మంచం మీద ఉన్న భర్తని చూసుకుని రోజును గడపడానికి కష్టంగా మారింది. సొంత ఇల్లు లేని స్తోమతకి కష్టాలు, కన్నీళ్లు ఒకేసారి వచ్చి పడ్డాయి. నిరంజన్ కాలు ఆపరేషన్ కు లక్ష యాభై వేలు అప్పు చేసి ఆపరేషన్ చేశారు. వారం వారం ఆసుపత్రికి వెళ్లి చూపించి, మందులు కొనడానికి సుమారుగా వారానికి మందులు ఖర్చు రూ. 2000 /- పైగా ఖర్చు అవుతుంది. ఆపై కుటుంబ పోసిన చూసుకోవాలంటే మరింత ఆర్థిక భారం పడుతుందని అన్నారు. ఈ విషయాన్ని గ్రామస్థులు ద్వారా జనసేన సైనికులు పి. ఉదయ్ కిరణ్, శ్రీను తెలుసుకుని కొంతమంది దాతలకు తెలియజేయగా వెంటేనే స్పందించిన పెంట క్రిష్ణ ప్రసాద్ రేషన్ సాయం చేయగా, సుధీర్ అనే వ్యాపారి వెయ్యి రూపాయాలు ధన సహాయం చేశారు. అనంతరం వాళ్ళు మాట్లాడుతూ మనిషి కి మనిషి సహాయం చేయాలని, ప్రతి ఒక్కరు మానవత దృక్పథంతో ఆ కుటుంబానికి మీ వంతు సహాయం చేస్తారని మనస్పూర్తిగా చేతులు జోడిస్తూ కోరుతున్నాం అని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో టీడీపీ కార్యకర్త మృతి



**పూతలపట్టు-సూర్య వాస్తవం:** పూతలపట్టు మండలం, కొండ కింద పల్లి కి చెందిన బి. మనోహర్ నాయుడు వయస్సు (48) సంవత్సరాలు రోడ్డు ప్రమాదంలో సోమవారం మృతి చెందాడు. మనోహర్ నాయుడు సోమవారం మధ్యాహ్నం స్వగ్రామం నుండి స్కూటర్ లో పాకాలకు వెళుతుండగా అయ్యప్ప గారి పల్లి వద్ద పాకాల నుండి పాటూరుకి వస్తున్న ఆటో అతివేగంగా వచ్చి మనోహర్ నాయుడు స్కూటర్ ని ఢీకొనడంతో మనోహర్ నాయుడు రహదారి పక్కనున్న ఫెన్సింగ్ కమ్ములపై పడడంతో తలకు, కాళ్లకు బలమైన గాయాలు కావడంతో మనోహర్ నాయుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ కేసును పూతలపట్టు సీఐ కృష్ణమోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కురువులకు ఆరాధ్య దైవం కనకదాసు

**పత్తికొండ-సూర్య వాస్తవం:** భక్త కనకదాసు జయంతి సందర్భంగా పత్తికొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన సందర్భంగా పత్తికొండ శాసనసభ్యులు కేఈ.శ్యాంబాబు ఆదేశాల మేరకు కురవ సంఘం నాయకుల ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు నిర్వహించారు.ముందుగా భక్త కనకదాసు చిత్రపటానికి పూలమాలవేసిన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాదాసి కురువ మదారి కురువ సంక్షేమ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సోమలింగుడు,టిడిపి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిన లోకనాథ్.కురవ కార్పొరేషన్ డైరెక్టర్ శీను.మాదాసి,మదారి కురువ నియోజకవర్గ అధ్యక్షులు కేపి.బ్రహ్మయ్య లు కనకదాసు జయంతిని ప్రభుత్వం ఆధ్వర్యంలో జరపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయానికి హర్షిస్తూ ధన్యవాదాలు తెలియజేశారు ఆనంతరం వారు మాట్లాడుతూ..కనకదాసు (1509-1609) కర్ణాటకలోని గొప్ప భక్తుడు,ఆధునిక కవి, తత్వవేత్త,సంగీతకారుడు,స్వరకర్త.కనకదాసు కర్ణాటక సంగీతం కోసం కన్నడ భాషలో రచించిన కీర్తనలు,ఉపభోగాల వలన బాగా ప్రాచుర్యం పొందాడు.ఇతర హరిదాసుల్లాగే ఇతను కీర్తనల్లో సాధారణ కన్నడ భాషను ఉపయోగించాడు. కనకదాసు 6వ తేది నవంవరు 1509 బాద, షిగ్గావ్, హవేరీ జిల్లా,కర్ణాటక రాష్ట్రంలో జన్మించారు.మరణం1609 మరణించారు దాదాపు 100 సంవత్సరాలు బ్రతికిన ఆయన వృత్తి గొప్ప భక్తుడు, ఆధునిక కవి, తత్వవేత్త, సంగీతకారుడు, ఆయన కర్ణాటక రాష్ట్రంలో హవేరీ జిల్లా,బాద గ్రామంలో బీరప్ప (బీర్ గౌడ), బాచమ్మ దంపతులకు కనకదాసు 1509 సం.లో జన్మించాడు.కనకదాసు అసలు పేరు తిమ్మప్ప. ఇతను బాగా చదువుకొని సమాజాన్ని అన్ని కోణాలలో సూక్ష్మ పరిశీలన చేశాడు.

చిన్న వయస్సులోనే ఇతను నరసింహ స్తోత్రం,రామధ్యాయ మంత్రం,మోహన తరింగిణి అనే కవిత్వాలను రచించాడు.కనకదాసు సామాన్యులకు అర్ధమయ్యే విధంగా కన్నడ భాషలో రచనలు చేస్తూ,కీర్తనలు రాస్తూ, వేదాంతాన్ని అభ్యసించి గొప్ప కృష్ణ భక్తుడయ్యాడు.అతని కీర్తనల్లో ఒకదాని ప్రకారం కనకదాసు ఒక యుద్ధంలో తీవ్రంగా




గాయపడ్డాడు.అద్భుతమైన రీతిలో ప్రాణాపాయం నుండి తప్పించుకున్నట్లుగా వ్యాఖ్యానించాడు. తరువాత తన సైనిక వృత్తిని విడిచిపెట్టి, తత్వజ్ఞానాన్ని పామరులకు అర్థమయ్యేలా సంగీత సాహిత్యాలతో కూర్చి అందించేందుకు తన జీవితాన్ని అంకితం చేశాడు. కనకదాసుకు ఉడిపితో ఒక ప్రత్యేక అనుబంధం ఉంది ఎవరైననూ శ్రీకృష్ణుని ప్రసిద్ధ భక్తుడు కనకదాసును తలచకుండా ఉడిపి కృష్ణుని గురించి ఆలోచించలేరు.ఉడిపిలో కార్ స్ట్రీట్లో ప్రవేశించినప్పుడు, గంభీరమైన "కనక గోపురం" ప్రతివారి దృష్టిని ఆకర్షిస్తుంది. ఈ గోపురం క్రింద "కనకన కిండి" లేదా కనకన కిటికీ ఉంటుంది. శ్రీ కృష్ణ దేవరాయలకు గురువైన వ్యాసరాయలకు (వ్యాసరాయ స్వామిజీ) కనకదాసు అనుచరుడు.వ్యాసరాజా మఠానికి చెందిన వ్యాసరాయ స్వామిజీ యొక్క అభ్యర్థనపై కనకదాసు ఉడిపికి వచ్చాడు.అయినప్పటికీ,కుల ప్రాతిపదికపై వివక్షత అనేది అది శిఖర స్థాయిలో ఉన్న కాలం అది.బ్రాహ్మణ పూజారులు కనకదాసును "తక్కువ" కులం నుండి వచ్చి ఉన్నందున అతనిని ఆలయంలోకి ప్రవేశించనివ్వలేదు. అయినప్పటికి వ్యాసరాయ స్వామిజీ వారితో సంప్రందించి కనుకదాసుని ఆలయంలోనికి రమ్మని ఆహ్వానం తెలపమని పూజారులను కోరాడు.వ్యాసరాయ స్వామిజీ చెప్పినా కూడా బ్రాహ్మణ పూజారులు కనకదాసుకు శ్రీ కృష్ణ దర్శనానికి అనుమతి నిరాకరించారు.కనకదాసు గుడి బయట కూర్చుని భక్తి పారవశ్యంతో శ్రీకృష్ణ కీర్తనలు గానం చేశాడు.ఈ విధంగా కొన్ని వారాలపాటు గుడి బయటనే స్వంతంగా వంట వండుకుని తింటూ కాలం గడిపాడు. అప్పుడు గుడి గోడ పడి పోయి,స్వామి విగ్రహం కనకదాసు ఉన్న వైపుకు తిరిగింది. గుడి ఆవరణ చుట్టూ ఉన్న ప్రహరీకి ఒక పగులు ఏర్పడింది.ఆ పగులు గుండా కనకదాసు,స్వామిని దర్శించుకున్నాడు.ఈ కారణంగానే ఉడిపి దేవాలయం తూర్పు ముఖంగా ఉన్నప్పటికీ,శ్రీకృష్ణ విగ్రహం మాత్రం పడమర ముఖంగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో ఎరుకల చెరువు సురేంద్ర, చిన్న హనుమంతు, రమేషు, చిన్నహుల్తి రంగన్న, అగ్రహారం హనుమంతు, అల్లెప్ప రామలింగడు, భక్తాతలు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాలపై చంద్రబాబు
# ప్రభుత్వం హామీని నెరవేర్చాలి




**పత్తి కొండ -సూర్య వాస్తవం:** పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు ఇళ్ల స్థలాల అర్హుల జాబితా,పంపిణీ పై తక్షణం దృష్టి సారించాలని సిపిఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్ డిమాండ్ చేశారు. సోమవారం పత్తికొండ పట్టణంలోని ఉన్న 1,2,3,4,5,6, గ్రామ వార్డు సచివాలయంల వద్ద, నిరసన ధర్నా కు పట్టణ కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షున జరిగినది ఈసందర్భంగా డి.రాజా సాహెబ్ మాట్లాడారు. పేదలకు గ్రామాలలో 3 సెంట్లు, పట్టణాలలో 2 సెంట్లు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షల చొప్పున మంజూరు చేయాలని కోరుతూ సోమవారం సిపిఐ, బి కే ఎం యు నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా సచివాలయ అధికారులకు అర్జీలు సమర్పించి నిరసనలు చేపడుతున్నామన్నారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు, పట్టణాల్లో 1 సెంటు చొప్పున ఇళ్లస్థలాల పట్టాలు ఇవ్వడం జరిగింది. ఆయా ఇళ్లస్థలాలు పట్టణాలకు సుదూరంగా నివాసయోగ్యంకాని ప్రాంతాలలో కేటాయించడం జరిగింది. అందులో చాలామంది పేదలకు ఇప్పటివరకు ఇళ్లస్థలాలు చూపలేదు. ప్రభుత్వం ఇచ్చే 1 సెంటు స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆనాడే వైసిపి ప్రభుత్వానికి చెప్పినప్పటికీ ఖాతరు చేయకుండా నాటి ప్రభుత్వం మొండిగా ముందుకెళ్లింది. కాకి లెక్కలతో 32 లక్షల మందికి ఇళ్లపట్టాలు యిచ్చినప్పటికీ పేదలు ఆ స్థలాలపట్ల సుముఖత చూపలేదు. పైగా ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా కేవలం రూ.1,80,000/-లు మాత్రమే ప్రకటించారు. ఆ ఆర్థిక సహాయంతో పునాదులు కూడా పూర్తిచేయలేమని పేదలెవ్వరూ కూడా ఇంటి నిర్మాణం చేపట్టలేదు. వైసిపి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్లస్థలాలు, పట్టాలు ఇచ్చారు.పత్తి కొండ తో పాటు మండలంలోని పెద్ద హుల్తి. పులికొండ. పందికొన. నలకదొడ్డి. గ్రామ సచివాలయంల్లో జరిగిన ఈ కార్యక్రమాల్లోఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి బి.సురేంద్ర కూమార్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెద్ద ఈరన్న సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సుంకన్న.శ్రీనివాసు. అల్తాష్. నజీర్. నాగేంద్ర శంకర్. వందలాది మంది మహిళలు ప్రజల పాల్గొన్నారు.

## జిల్లా సచివాలయంలో
# కనకదాసు జయంతి



**చిత్తూరు-సూర్య వాస్తవం:** కనకదాసు కర్ణాటకలో ఆధునిక కవి, తత్వవేత్త, సంగీతకారుడు, స్వరకర్త అని కర్ణాటక సంగీతం కోసం కన్నడ భాషలో రచించిన కీర్తనలు, ఉపభోగాల వలన బాగా ప్రాచుర్యం పొందారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం కనక దాసు జయంతిలో భాగంగా జిల్లా సచివాలయం లోని పాత గ్రీవెన్స్ హాల్ నందు భక్త కనకదాస చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కనకదాసు కర్ణాటక రాష్ట్రంలో హవేరీ జిల్లా, బాద గ్రామంలో బీర్ గౌడ, బాచమ్మ దంపతులకు 1509 సంవత్సరములో జన్మించారన్నారు. కనకదాసు బాగా చదువుకొని సమాజాన్ని అన్ని కోణాలలో సూక్ష్మ పరిశీలన చేశారని, చిన్న వయస్సులోనే నరసింహ స్తోత్రం, రామధ్యాయ మంత్రం, మోహన తరింగిణి అనే కవిత్వాలను రచించారన్నారు. కనకదాసు సామాన్యులకు అర్థమయ్యే విధంగా కన్నడ భాషలో రచనలు చేస్తూ, కీర్తనలు రాస్తూ, వేదాంతాన్ని అభ్యసించి గొప్ప కృష్ణ భక్తుడయ్యారన్నారు. తన సైనిక వృత్తిని విడిచిపెట్టి, తత్వజ్ఞానాన్ని పామరులకు అర్థమయ్యేలా సంగీత సాహిత్యాలతో కూర్చి అందించేందుకు తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. కనకదాసుకు ఉడిపితో ఒక ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. కార్యక్రమంలో జెడ్ పి చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, డిఆర్ఓ కె. మోహన్ కుమార్, డిఈఓ వరలక్ష్మీ, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి రబ్బానీ భాషా, సోషల్ వెల్ఫేర్ డిడి రాజ్యలక్ష్మి, ఈడి బిసి కార్పొరేషన్ శ్రీదేవి, జిల్లా ఎంప్లాయ్మెంట్ అధికారి పద్మజ, డిపిఓ పార్వతి, కలెక్టరేట్ ఏఓ కులశేఖర్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశ కార్మికులకు
# ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**చిత్తూరు-సూర్య వాస్తవం:** రాష్ట్ర ప్రభుత్వం ఆశాలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం చిత్తూరు కలెక్టరేట్ వద్ద భారీగా సిఐటియు ఆధ్వర్యంలో ఆశలు ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నా నుద్దేశించి సిఐటియు జిల్లా



ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు, ఆశ యూనియన్ జిల్లా కార్యదర్శి గంగా మాట్లాడుతూ ఆశాల లక్ష్యం నెరవేరకుండా అదనపు పనులు చేయించడం దారుణమన్నారు. మాతా, శిశు సంరక్షణ చేయాల్సిన ఆశలు ఇతర పనులన్నీ చేయిస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం కనీస వేతనం, గ్రాట్యూటి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా కార్మికులకు గ్రూప్ ఇన్సూరెన్స్ చనిపోయిన వారికి చెల్లించాలి ఆశా కార్మికులకు పనిభారం తగ్గించాలి. ఈఎస్ఐ,పిఎఫ్ అమలు చేయాలి. అధికారుల చేస్తున్న వెట్టిచాకిరి వెంటనే మానుకోవాలి. రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పొడిగించాలి. ప్రభుత్వ పథకాలు అన్నిట్లో అమలు చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్న ఆశాలకు వీళ్ళ సమస్యలను పరిష్కారం చేయడంలో మాత్రం నిర్లక్ష్యం వహించడం దారుణం అన్నారు. ఖాళీగా ఉన్న ఆశ పోస్టులను భర్తీ చేయాలి ప్రభుత్వం ఇప్పటికైనా ఆశల సమస్యలు పరిష్కారం చేయకపోతే భవిష్యత్తులో సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమానికి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి అధ్యక్షత వహించగా నాయకులు, అనురాధ, సుబ్బ లక్ష్మి వనజాక్షి, సావిత్రి, సురేఖ, ఖైదు, పద్మ, నలిని లతో పాటు ఆశాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇల్లు లేని నిరుపేదలకు స్థలాలు ఇవ్వాలి




**చింతకొమ్మదిన్నె-సూర్య వాస్తవం:** గ్రామాలలో, పట్టణాలలో నివసిస్తున్న నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ,ఇంటి నిర్మాణం కోసం ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం,సిపిఐ ఆధ్వర్యంలో చింతకొమ్మదిన్నె సచివాలయం ముందు సోమవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.సుబ్రహ్మణ్యం, ఉప ప్రధాన కార్యదర్శి పగడపూల మల్లికార్జున ఆధ్వర్యంలో ఈ ధర్నాను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పేదలకు, ఇళ్ల స్థలాలు లేక, స్థలాలు ఉన్న వాళ్ళు ఇల్లు నిర్మించుకోలేక, అనేక అవస్థలు పడుతున్నారని వారు అన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలకు, అధికారులకు ,ఎన్నోసార్లు ఈ ఇళ్ల సమస్యలను పరిష్కరించాలని ,అర్జీల రూపంలో ,ఆందోళన రూపంలో తెలియజేశామని అయినప్పటికీ ఫలితం లేదని వారు తెలిపారు. గత ప్రభుత్వం ఇళ్ల స్థలాల కోసం ఊరు అవతల ఉన్నటువంటి కొండలలో, అడవులలో పేదలకు ఉపయోగపడని స్థలాలను ఇవ్వాలని ప్రయత్నం చేసిందని అయితే ఎవరుఅక్కడికి వెళ్లలేదని, మరి ఇప్పుడు అధికారంలో ఉన్నటువంటి తెలుగుదేశం, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు గ్రామాలలో ఉన్నటువంటి పేదలకు మూడు సెట్ల స్థలము, పట్టణాలలో ఉన్నటువంటి పేదలకు రెండు సెంట్లు స్థలము ,అలాగే ఇళ్ల నిర్మాణం కొరకు 4 లక్షల రూపాయలు అందజేస్తామని తెలియజేసి ,అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడిచిన ,ఇళ్ల స్థలాల గురించి మాట్లాడడం లేదని వారు అన్నారు. ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం కోసం నాలుగు లక్షలు ఇవ్వాలని తెలిపిందని, అయితే ఇప్పుడు పెరిగినటువంటి ఇనుము, ఇటుక ,ఇలా ఇంటికి సంబంధించిన అనేక ము డి సరుకులన్నీ అధికంగా పెరిగిపోయాయని, అందుకే 5 లక్షల రూపాయలను, ఇళ్ల నిర్మాణానికి ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ..

# తల్లి జన్మనిస్తే రక్తదాత పునర్జన్మ

## - శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి

**మైదుకూరు-సూర్య వాస్తవం:** మైదుకూరు నియోజకవర్గంలోని కాజీపేట మండలం శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ఆధ్వర్యంలో సాహిత్య డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో సహకారంతో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం సాహిత్య డిగ్రీ కాలేజ్ డైరెక్టర్.సాయిరామ్ రెడ్డి, ప్రిన్సిపల్ సంజీవరెడ్డి, శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్




రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పిఓ రాజేష్, శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ జాన్ సెక్రెటరీ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవికళ్యాణ్ , సుధాకర్ రెడ్డి, ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సంజీవరెడ్డి, డైరెక్టర్ సాయిరాంరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు40 మందికి పైగా కళాశాల ఆధ్వర్యంలో కడప రిమ్స్ వారికి మరియు భోగాపార్వతమ్మ బ్లడ్ ఆఫీసుకు రక్తదానం చేయడం జరిగిందని ముందుగా విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందిస్తూ స్ఫూర్తిదాయకంగా ప్రిన్సిపాల్ సంజీవరెడ్డి మొదటిగా రక్తదానం చేసి ఆతర్వాత విద్యార్థులు రక్తదానం చేయడం జరిగింది. చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ముందుకు వెళ్తున్నామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయ బృందం, వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి, శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ జాన్ సెక్రెటరీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్, నవీన్, సురేష్, విజయ్, పాల్గొనడం జరిగింది.

## ఎన్నికల హామీలను
# అమలు చేయండి




**కోడుమూరు -సూర్య వాస్తవం:** ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీని వెంటనే అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) రాష్ట్ర సమితిల పిలుపుమేరకు కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో 4,5 సచివాలయాల ముందు జరిగిన ఆందోళనలో ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి బి రాజు నాయకత్వం వహించారు. ఈ సందర్బంగా పేదలు తమ వ్యక్తిగత వినతి పత్రాలతో ఇళ్లస్థలాలు కావాలని హాజరైన వారిని ఉద్దేశించి ఆవుల శేఖర్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు, పట్టణాల్లో సెంటు చొప్పున ఇళ్ల స్థలాల పట్టాలివ్వడం జరిగిందని, అయితే గత ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాలు పట్టణాలకు సుదూరంగా, నివాసయోగ్యం కానీ ప్రాంతాలలో కేటాయించడం జరిగిందని, ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు చూపలేదని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే ఒక సెంటు స్థలం పేదలనివాసానికి ఏమాత్రం సరిపోదని, ఆనాడే సిపిఐ,ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాలు ప్రభుత్వానికి విన్నవించినప్పటికీ ఖాతారు చేయలేదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు ఇస్తానని హామీ ఇచ్చారని, అదేవిధంగా అధికారం లోకి వచ్చిన తర్వాత కూడా పేదల ఇంటి నిర్మాణానికి 4 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తామని చెప్పారని అన్నారు. పేదల ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేసి, సిమెంటు, ఇసుక,కడ్డీ, ఇటుకలు ప్రభుత్వమే ఉచితంగా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణాల్లో చాలామంది నిరుపేదలు ఇళ్ల స్థలాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సెంటు స్థలం కోసం పేదలు ఇప్పటికీ ఆశతో ఎదురుచూస్తున్నారంటే ప్రభుత్వాలు సిగ్గుపడాల్సిందేనన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ప్రజలందరిని గుర్తించి గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని ఆయన కోరారు. కోడుమూరు సిపిఐ మండల కార్యదర్శి రాజు మాట్లాడుతూ కోడుమూరు పట్టణంలో అదేవిధంగా నియోజకవర్గంలో చాలా మంది పేదలకు గత ప్రభుత్వంలోఇళ్ల స్థలాలు ఇవ్వలేదని, కోడుమూరు పట్టణంలో ఇంద్రజిత్ గుప్తా నగర్ లో దాదాపుగా ముప్పై సంవత్సరాలు నుంచి పేదలు గుడిసెలు వేసుకొని జీవనం చేస్తున్నా,వారికి పట్టాలు ఇవ్వకుండా ప్రభుత్వాలు జాప్యం చేస్తున్నాయని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. తక్షణమే వారికి పట్టాలివ్వాలని ఆయన కోరారు.ఈ ఆందోళన కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సులోచనమ్మ, రుక్మాందర్ రెడ్డి, బాలమ్మ మునేశ్వరి, లీలావతి, రేణు, నాగరాజు, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం కోడుమూరులోని నాలుగు ఐదు వార్డుల సచివాలయాల కార్యదర్శులకు కార్యక్రమంలో పాల్గొన్నవారందరూ వ్యక్తిగత అర్జీలు సమర్పించడం జరిగిందని సిపిఐ మండల కార్యదర్శి రాజు తెలిపారు.

## టీడీపీ సభ్యత్వ నమోదు



**పామిడి-సూర్యవాస్తవం:** తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు గుంతకల్ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి ఇంచార్జ్ ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి లో10 వార్డులలో సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకి పార్టీ అండదండలు ఉంటాయని తెలియజేసి చేపించిన మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా మరియు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ టౌన్ కన్వీనర్ బొమ్మ మోహన్, వెంకటరమణ, పదో వార్డ్ బూత్ ఇంచార్జ్ గాది లింగేశ్వర, కబీర్,స్టోర్ డీలర్ సుంకప్ప, స్టోర్ డీలర్ శ్రీనివాసులు, హమాలీ గోపాల్, ముని దాస్, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కనకదాసు జయంతి వేడుకలు



**పామిడి -సూర్య వాస్తవం :** గుంతకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే సోమవారం అమరావతి అసెంబ్లీ లాబీలో భక్త కనకదాసు 537వ జయంతి సందర్భంగా సోమవారం రోజున నివాళులులు ఆర్పిస్తున్న గుంతకల్ శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం, రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు,డాక్టర్ పార్థసారథి. తన గాణామృతంతో దేవుణ్ణి మెప్పించిన మహనీయుడు కనకదాసు అని కాలవ శ్రీనివాసులు కొనియాడారు. ఆయన బోధనలు అందరికీ శిరోధార్యం అన్నారు. ఆయన చూపిన మార్గంలో నడవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన తెలిపారు.

## సుంకులమ్మ దేవాలయానికి విరాళం



**గుత్తి-సూర్య వాస్తవం:** గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు యువ నాయకుడు గుమ్మనూరు ఈశ్వర్ మరియు సోదరుడు గుత్తి మండలం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుమ్ముమనూరు నారాయణ,గుత్తి పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గుత్తి మండలం,ఎంగిలి బండ గ్రామం ఎస్సీ కాలనీ నందు నూతన సుంకులమ్మ దేవాలయం ప్రారంభోత్సవానికి గుమ్మనూరు జయరాం సూచనలు మేరకు గుమ్మనూరు నారాయణ, గుమ్మనూరు ఈశ్వర్,50.000 వేల రూపాయలు విరాళం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి కార్యకర్తలు జనసేన సైనికులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో వ్యాస రచన పోటీలు



**నార్పల-సూర్య వాస్తవం:** మండల కేంద్రమైన నార్పలలో సోమవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు పరుగు పందెం పోటీలు నిర్వహించారు.గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా స్థానిక ఎంపిపి పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, పరుగు పందెం పోటీలు గ్రంథాలయ అధికారిని జీవన నిర్వహించారు.వీటిని ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి,ఉపాధ్యాయుని మంజుల పర్యవేక్షించారు. వీరికి ఈనెల 20న బహుమతులను అందజేస్తామన్నారు.

## ఆశ్రమంలో అన్నదానం



**గుమ్మగట్ట-సూర్యవాస్తవం:** రామకృష్ణ వృద్ధుల ఆశ్రమంలో గుమ్మగట్ట మండలం 75 వీరాపురం వాస్తవ్యులు అలికన్నా వారి కుమారుడు మోక్షజ్ఞ జన్మదినం సందర్భంగా చేంజ్ ఫర్ సొసైటీ టీం ఆధ్వర్యంలో ఆశ్రమంలో ఉంటున్నటువంటి వృద్ధులకు రుచికరమైన భోజనాన్ని అందించడమైనది. ఆశ్రమ వృద్ధుల సమక్షంలో బాబు జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి, అందరికీ స్వీట్లు పంచి, తదనంతరం అలికన్న కుటుంబ సభ్యులు, వారి మిత్రబృందం అమృత హస్తాల మీదుగా భోజనం అందించారు. కార్యక్రమంలో దంపతులు చంద్రకళ అలికన్న, సోమనాథ్, సందీప్ కుమార్, వెంకీ, పి. సత్యన్న, చేంజ్ ఫర్ సొసైటీ ఆర్గనైజషన్ రోజా, భారతి తదితరులు పాల్గొన్నారు.

# కురుబలకు అండగా ఉంటాం

### ఎమ్మెల్యే సునీత



**రాప్తాడు-సూర్య వాస్తవం:** పరిటాల కుటుంబం మొదటి నుంచి కురుబలకు అండగా ఉంటోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలో జరిగిన రాష్ట్ర స్థాయి భక్త కనకదాసు జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేటీఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన వేడుకలకు హాజరయ్యారు. రాష్ట్ర మంత్రి సవితతో పాటు జిల్లా ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ పరిటాల రవి మొదటి నుంచి కురుబ కులస్థులకు ఏ కష్టం వచ్చినా అండగా నిలిచారన్నారు.పరిటాల రవి మరణాంతరం కూడా కురుబలు అండగా ఉన్నామన్నారు. ఒకప్పుడు పార్థసారథిని జడ్పీ ఛైర్మన్ ని చేయడంతో పాటు ఇంకా ఎంతో మంది కురుబలకు స్థానిక సంస్థల్లో అవకాశం కల్పించిన వ్యక్తి పరిటాల రవి అన్నారు. ఆ రోజుల్లో రామచంద్రా రెడ్డి లాంటి వారిని మంత్రిగా చేశారని గుర్తు చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా కురుబలకు ప్రాధాన్యమిస్తూ వారికి అండగా నిలిచారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవతోనే ఈ రోజు రాష్ట్ర స్థాయిలో అధికారికంగా భక్త కనకదాసు జయంతి వేడుకలను నిర్వహించుకుంటున్నాము అని తెలిపారు. మరోవైపు రాప్తాడు నియోజకవర్గంలో కురుబలు ఎక్కువగా ఉన్నారు.గొర్రెల యూనిట్లను ఎక్కువ శాతం లో మంజూరు చేయించి సహాయ సహకార అందిస్తామన్నారు. మరోవైపు మంత్రి సవిత, ఎంపీ పార్థసారథి ప్రత్యేకంగా చొరవ తీసుకుని గొర్రెలు, మేకల యూనిట్లు, రుణాలు ఎక్కువగా ఇవ్వాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ కార్పొరేషన్ నాయకులు గంగలకుంట రమణ టిడిపి మండల కన్వీనర్ పంపుకొండప్ప గొందిరెడ్డిపల్లి సర్పంచ్ మిడతల సీనయ్య టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీమకు అన్యాయం చేసిందే జగన్‌రెడ్డి

### - టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్




**గుత్తి - సూర్య వాస్తవం:** అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని అనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ఏపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గౌస్ మోద్దీన్, లు సంయుక్తంగా జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో పేర్కొన్నారు. గత ఐదేళ్ల మీ పాలనలో సీమ ప్రాజెక్టులన్నీ నిర్వీర్యం చేశారు. ఈ జిల్లా మనవడినని, హంద్రీనీవాకు సమాంతర కాలువ తవ్వి పదివేల క్యాసెక్కుల నేటి సామర్థ్యాన్ని పెంచుతానని మీ నాయకుడు జగన్ రెడ్డి హామీ ఇచ్చింది మర్చిపోయారా,ఐదేళ్ల కాలంలో హంద్రీనీవాకు ఒక్క రూపాయి నిధులైన కేటాయించావా, ఒక గంపెడు మట్టి తీశావా,అసలు రాయలసీమలో అభివృద్ధి జరిగిందంటే, 2014 నుంచి 2019 వరకు,అనంతపురము జిల్లాకు కియా పరిశ్రమ తీసుకువచ్చి ప్రత్యక్షంగా 10,000 మందికి పరోక్షంగా వేలాదిమందికి ఉపాధి కల్పించిన ఘనత మా నాయకుడు చంద్రబాబుకు దక్కుతుంది.ఐదేళ్ల మీ జగన్ రెడ్డి పాలన విధ్వంసకరంగా జరిగిందనే ప్రజలు నమ్మారు కాబట్టే మీ పాలనకు ఓటుతో గుణపాఠం చెప్పారు.ఈ విషయాన్ని మీరు మరువద్దండి. ఐదు నెలల కూటమి ప్రభుత్వంలో,ఇప్పటికే ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ఓవైపు, అభివృద్ధి పనులు ఓవైపు వేగంగా జరుగుతున్నాయి.మీ పాలనలో రోడ్డులో పడిన ఒక గుంతైన పూడ్చారా ఇది మీ వైసిపి ఐదేళ్ల పాలనకు పరాకాష్ట,ఐదు నెలల మా ప్రభుత్వంలో.. రోడ్ల పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇది కూటమి ప్రభుత్వ అభివృద్ధి తాలూకాకు నిదర్శనం. ఇంతకు మీరు ఎమ్మెల్యేగా, ఐదేళ్లు ఉన్నావే,ఏనాడైనా మా జిల్లాకు ఫలానా అభివృద్ధి పనులు కావాలని మీ నాయకుడు జగన్ రెడ్డిని అడిగిన దాఖలాలు ఉన్నాయా, మీరా అభివృద్ధి గురించి మాట్లాడేది.దప్రజలు ఇచ్చిన తీర్పును కూడా అపహాస్యం చేస్తున్నది మీరు కాదా, మీకు 11 మంది ఎమ్మెల్యేలనూ గెలిపిస్తే. అసెంబ్లీకి వెళ్లకుండా విమర్శలు చేయడమా, ఆ 11 నియోజకవర్గాల ప్రజలను మీరు అగౌరపరిచినట్లు కాదా, ఐదు నెలల మా ప్రభుత్వ పాలనలో.. ఇప్పటికే మూడు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుంది.కర్నూలు నుండి లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్ లు తరలిపోతున్నాయని గగ్గోలు పెడుతున్నారు. ఇవి ఎక్కడికి పోవని గుర్తు పెట్టుకోండి. మొన్ననే అనంతపురము జిల్లా ఇంచార్జ్ మంత్రి టిజి. భరత్ కూడా పేర్కొన్నారు.అలాగే కర్నూలుకు హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.ముఖ్యంగా రాయలసీమకు సాగు,తాగు నీరందించెందుకు చంద్రబాబు నాయుడు, కృతనిశ్చయంతో ఉన్నారు. 5 నెలల్లోనే హంద్రీనీవాకు, రాయలసీమకు సాగు, తాగు నీరదించేలా చూస్తున్నారని, ఇందుకు రూ.2,500 కోట్లు కేటాయించి తాగు, సాగునీరందించే ప్రయత్నం చేస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. గత ఐదేళ్లలో జగన్ రెడ్డి హంద్రీనీవాకు పెద్ద ఖర్చే పెట్టలేదు. 2019-24 పాలనాకాలంలో 12 లక్షల కోట్ల బడ్జెట్ పెడితే.. రాయలసీమ ప్రాజెక్టులకు రూ.2 వేల కోట్లు కూడా కేటాయించకపోవడం దారుణమని తెలిపారు.

## పాఠశాల పనివేళల పెంపు ప్రయోగం ఆపాలి



**అనంతపురం -సూర్య వాస్తవం:** ప్రభుత్వం ప్రయోగాత్మకంగా చేపట్టిన పాఠశాలల పనివేళల పెంపు నిర్ణయాన్ని పునః సమీక్షించి, ఉత్తర్వులను రద్దు చేయాలని ఎస్టియు జిల్లా అధ్యక్షులు ఎన్ రమణా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఈ సంధర్భంగా వారు వారు ఒక ప్రకటన విడుదల చేయడమైనది. రాష్ట్రప్రభుత్వం ఉన్నత పాఠశాలలు, హైస్కూల్ ప్లస్ పాఠశాలల పని వేళల్లో మార్పు చేస్తూ సాయంత్రం 5 గంటల వరకు పాఠశాల పని వేళలను పొడిగించాలన్న ఉద్దేశంతో పైలెట్ ప్రాజెక్టు కింద నెల్లూరు జిల్లాలోని ఉన్నత పాఠశాలల్లో ఈ కొత్త పని వేళలను కొనసాగిం చాలని నిర్ణయించారని, దీనిని రాష్ట్రోపాధ్యాయ సంఘం పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే పాఠశాలల్లో పలురకాల యా పులు, ఆన్లైన్ పనుల వంటి బోధనేతర పనులు, ఆపార్ మరియు రెసిడెన్షియల్ శిక్షణలతో ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని, మొదటి దశగా బోధనకు ఆటంకం కలిగిస్తున్న యాపులను రద్దుచేసి ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల పనివేళల మార్పు అనేది విద్యార్థులు విద్యపై సంసిద్ధత, స్థానిక పరిస్థితులు, రవాణా సౌకర్యాలు, తల్లిదండ్రుల అనుమతి పై ఆధారపడి ఉంటుందని, మేధావులు, విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాల సలహాలు సూచనలతో పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి



**అనంతపురం క్రైం -సూర్య వాస్తవం:** పుట్టపర్తి పట్టణంలో ఉన్న సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందజేశారు .ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర మాట్లాడుతూ ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం చదువుతున్న ప్రేమ్ సాయి అనే విద్యార్థి పై తోటి విద్యార్థులు దాడి చేయడం వల్ల ఆ విద్యార్థి మృతి చెందడం జరిగిందనీ సంబంధిత కళాశాల యాజమాన్యం విద్యార్థి గాయాలతో ఉన్నప్పుడు కనీసం హాస్పిటల్ కి కూడా తీసుకుపోలేదు. విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం కూడా ఇవ్వలేదనీ చనిపోయిన విద్యార్థి తోటి స్నేహితుల సహాయంతో హిందూపురం లో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నాడు. పరిస్థితి విషమించడంతో తల్లిదండ్రులు ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే విద్యార్థి మృతి చెందాడు. కావున సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి.ఇంజనీరింగ్ కళాశాలలో పోలీస్ టీమ్లను ఏర్పాటు చేసి డ్రగ్స్, ర్యాగింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలపై పర్యవేక్షణ చేపట్టాలన్నారు. విద్యార్థి మృతికి కారణమైన సాంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలను సీజ్ చేయాలి విద్యార్థి మృతికి కారకులను కఠినంగా శిక్షించాలి విద్యార్థి కుటుంబానికి ఎక్స్గ్రేషియా చెల్లించాలి విద్యార్థి మృతికి కారకులైన కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి. సాంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల హాస్టల్లో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలపై సమగ్ర విచారణ చేయాలి. వేలకు వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ కనీస మౌలిక వసతులు కల్పించని కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులుగా డిమాండ్ చేశారు . లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాల్లో చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్, నరసింహ, ఏఐఎస్ఓ, రాష్ట్ర కన్వీనర్ నిరంజన్ ఎన్ ఎస్ యు ఐ గణేష్, ఏపీ ఎస్ ఎఫ్, జిల్లా కార్యదర్శి, శివ తదితరులు పాల్గొన్నారు.

### కేదారేశ్వర స్వామి వ్రతాన్ని

# ఆచరిస్తున్న భక్తులు



**పామిడి-సూర్య వాస్తవం :** స్థానిక పామిడి పట్టణం లోని వెలసిన భోగేశ్వర స్వామి దేవాలయం లో వివిధ గ్రామాలనుండి తరలి వచ్చిన భక్తులు కేదారేశ్వర స్వామి వ్రతాన్ని ఆచరించారు. "నోముల పండుగ "పేరుతో ఈవ్రతం కార్తీకమాసంలో మూడవ సోమవారం ఎక్కువ మంది భక్తులు ఆచరిస్తారు.స్వామి వారి సంకల్ప పూజలు చేసినవారికి సకల సౌభాగ్యాలు కలుగుతాయని నమ్మకం అనంతరం 21గ్రంధులు గల పట్టుదరాలు చేతికి పూజ ప్రతిఫలంగా ధరించారు. ఈ వ్రతం చేయుట వలన కుటుంబ అభివృద్ధి జరుగుతుంది అన్న విశ్వాసం తో ఈ వ్రతం చేస్తారు

## పోలీసు 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'కు 68 వినతులు



**అనంతపురం క్రైం- సూర్య వాస్తవం :** అనంతపురం పోలీసు కాన్ఫరెన్స్ హాలులో సోమవారం నాడు" ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" ( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రస్సల్ సిస్టం ) కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్ .జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజలతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ అడ్మిన్ డి.వి.రమణమూర్తి, మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లి అభివృద్ధికి రూ.12 కోట్లతో నివేదికలు

## - ఎమ్మెల్యే షాజహాన్ బాషా



**మదనపల్లె క్రైమ్-సూర్య వాస్తవం:** మదనపల్లెను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దడమే తనముందున్న లక్ష్యమని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా స్పష్టం చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైకాపా ఐదేళ్ల పాలనలో ఏపీ అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిపోయిందన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు తన అనుభవంతో రాష్ట్రాన్ని చక్కది ద్దుతూ అభివృద్ధికి బాటలు వేస్తున్నారన్నారు. అదేవిధంగా ఆంధ్రుల జీవనాడి అయినా పోలవరాన్ని త్వరితగతిన పూర్తిచేసి రాయలసీమకు తాగు, సాగు నీరు అందిం చడమే లక్ష్యమన్నారు బెంగ ళూరు - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ కు మదనపల్లె నియోజకవర్గం దగ్గరగా ఉండడంతో దీనిని దృష్టిలో ఉంచుకొని ఐటీ హబ్ గా అభివృద్ధి చేసి యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడానికి కార్యాచరణ చేపడుతున్నా మన్నారు. కావున మదనపల్లె అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. సీటీయం రోడ్డు విస్తరణతో పాటు సిటీయం రోడ్ శివాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ఫ్లైఓవర్ బ్రిడ్జి వేయడానికి రూ. 12 కోట్లతో నివేదికలు సీఎం వద్దకు తీసుకెళ్లడం జరిగిందన్నారు.

సీఎం సానుకూలంగా స్పందించి అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. నిధులు వచ్చిన వెంటనే రోడ్లు, బ్రిడ్జిలు, పట్టణ, నియోజకవర్గం అభివృద్ధికి అన్ని రకాల చర్యలు చేపడతామన్నారు. హార్సిలీహిల్స్, మదనపల్లి పట్టణాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తామన్నారు. నిరంతరం ప్రజాశ్రేయస్సు కోసమే పనిచేస్తున్నామని, అర్థరహితమైన ఆరోపణలు చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు. కార్యక్రమంలో నాయకులు నాదెండ్ల విద్యాసాగర్, నాగూర్ వలి (షో ఆప్ శీనా), షంషీర్, ఎస్.ఏ.మస్తాన్‌ఎస్.ఎం రఫీ, రాటకొండ గుర్రప్ప నాయుడు, రామిశెట్టి నీలకంఠ, రాటకొండ శ్రీనివాసులు నాయుడు, నవీన్ చౌదరి, రాటకొండ మధుబాబు, నాదేళ్ల శివన్న, కమలామర్రి కృష్ణ, బొమ్మిశెట్టి పురుషోత్తం, మోడెం సిద్ధప్ప, బీదం గురునాథ్ యాదవ్, యర్రబెల్లి వెంకటరమణారెడ్డి, మాకినేని చంద్రశేఖర్, చల్లా నరసింహులు,పెంచుపాడు స్వామి, జెసిబి మధుసూదన్ రెడ్డి, జెసిబి వేణు, బాబా తదితరులు పాల్గొన్నారు.

# తమకు ఇళ్ల స్థలాలు కేటాయించండి



**మదనపల్లి క్రైమ్-సూర్య వాస్తవం:** కార్మికులుగా పనిచేస్తున్న తమకు గతంలో ఇచ్చిన ఇంటి స్థలాలను కేటాయించాలని క్లీన్ ఫుడ్స్ కార్పోరేషన్ కార్మికులు సోమవారం తహసీల్దారు ఖాజాభీకి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1995 లో చంద్ర బాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో క్లీన్ ఫుడ్స్ లో పనిచేస్తున్న 285 మంది కార్మికులు ఇంటి స్థలాల కోసం అప్పటి సబ్ కలెక్టర్ ను కలవగా వలసపల్లె పంచాయితీ లోని సర్వే 496-1, 816/1 లో ఇంటి పట్టాల కోసం ఐదెకరాలు కేటాయించారన్నారు. ఆర్థిక స్థోమత లేకపోవడంతో అప్పట్లో ఇళ్లు నిర్మిమచుకోలేక పోయామన్నారు. తరువాత కాలంలో అధికారులు ఇళ్లు నిర్మించుకోవాలని నోటీసులు ఇవ్వడంతో లబ్ధి దారులందరూ కలిసి మాకు కేటాయించిన స్థలాన్ని లక్షలు ఖర్చు చేసి చదును చేసుకొన్నామని తెలిపారు. అయితే తమకు కేటాయించబడిన ప్లాట్లను ఇంతవరకు చూపలేదని వాపోయారు. ఎమ్మెల్యే షాజహాన్ బాష ను కలిసి తమ పరిస్థితిని తెలియజేయగా ఆయన తహశీల్దారును కలవమనడంతో వచ్చి కలిసినట్లు తెలిపారు. తమ స్థలాల కేటాయింపుకు తహశీల్దారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# ములకలచెరువు సీఐగా లక్ష్మన్న



**ములకలచెరువు-సూర్య వాస్తవం:** ములకలచెరువు సీఐగా బి లక్ష్మన్న సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ పనిచేస్తున్న సీఐ రాజా రమేష్ బదిలీపై రాయచోటి వెళ్లడంతో ఆ స్థానంలో చిత్తూరు మహిళా పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని ప్రజలు సహకరించాలని కోరారు.పార్టీలకు అతీతంగా స్నేహభావంతో మెలగాలని అన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని,అక్రమాలకు పాల్పడిన ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, శాంతి భద్రత,అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు.మట్కా,గుట్కా, పేకాట, కోడి పందాలు మరియు అక్రమ రవాణాకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తేలేదన్నారు. బాధ్యతలు స్వీకరించిన సీఐకు ఎస్సై గాయత్రి మరియు స్టేషన్ సిబ్బంది ఘనంగా స్వాగతించారు.కార్యక్రమంలో సిబ్బంది ఏఎస్ఐ భాస్కర్ నాయక్,హెడ్ కానిస్టేబుల్ లు , నరసింహులు, శివ , రమణ, విజయ్ కుమార్, కానిస్టేబుల్ చిరంజీవి, హరి, సిరాజ్, నాగిన్, నరసింహులు, ఆజి తదితరులు పాల్గొన్నారు.

# నేడు కడపలో పీసీసీ చీఫ్ షర్మిలారెడ్డి పర్యటన విజయవంతం చేయండి



**రాయచోటి-సూర్య వాస్తవం:** నేడు మంగళవారం పిసిసి చీఫ్ వై.యస్.షర్మిల రెడ్డి ఉమ్మడి కడప డిసిసికార్యాలయం లో జరిగే సమీక్ష సమావేశానికి హాజరు హాజర వుతున్నారని, కడప, అన్నమయ్య జిల్లాల లోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని పిసిసి జనరల్ సెక్రెటరీ షేక్ అల్లాబకష్ సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం ఉరుసు మహోత్సవాలు సందర్భంగా పెద్ద దర్గా సందర్శన ఆ తర్వాత విడుపులపాయ చేర్చుకుంటారు. రాత్రి అక్కడ బస చేసి మంగళవారం ఉదయం కడప చేరుకుని జిల్లా కలెక్టర్లకు మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడి తిరిగి విజయవాడ చేరుకుంటారు. పిసిసి చీఫ్ షర్మిల రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని అల్లాబకష్ తెలిపారు.

# నాటు సారా అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్



**మదనపల్లె క్రైమ్-సూర్య వాస్తవం:** మదనపల్లెలో నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తిని సోమవారం ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి అరెస్టుకు సంబంధించి ఎస్ఐ లు జబీబుల్లా, డార్కస్ లు తెలిపిన వివరాల మేరకు.. మదనపల్లి పట్టణం, సిటిఎం రోడ్డులోని శ్రీపద్మావతి ఫంక్షన్ హాల్ వద్ద కాపురం ఉంటున్న జి వెంకటరమణ కొడుకు జి కృష్ణ (59) 50 పాకెట్ల తో కూడిన ఒక తెల్లటి ప్లాస్టిక్ సంచి లో రూ. 7,500 విలువచేసే సారా ఉన్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నామన్నారు. పట్టుబడిన సారా, నిందితున్ని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి విచారణ అనంతరం కేసు నమోదు చేసి అరెస్టు చేశామని తెలిపారు.

# నేడు రుద్రాభిషేకం

**ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం:** స్థానిక అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో నేడు ఆరుద్ర నక్షత్రం సందర్భంగా రుద్రాభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, ఈఓ రామచంద్రాచార్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెల్లవారుజామున అగస్త్యేశ్వర స్వామికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రాజరాజేశ్వరి అమ్మవారికి విశేష అభిషేకాలు, అర్చనలతో పాటు ప్రత్యేక అలంకరణ ఉంటుదని, ఉదయం 7 గంటలకు లోక కల్యాణార్థం గణపతి, నవగ్రహా, మృ త్యుంజయ హోమం నిర్వహిస్తామని వివరించారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని తెలిపారు.

## అర్జీదారులు సంతృప్తి చెందేలా

# సమస్యలకు పరిష్కారం

### - జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**అన్నమయ్య-సూర్య వాస్తవం:** అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ హాలు నందు... ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు డిఆర్వో కె. మధుసూదన్ రావు, ఎస్డిసి రామసుబ్బయ్య, ఆర్డీవో శ్రీనివాస్ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ.... ప్రజల సమస్యల పరిష్కారంలో నాణ్యతే ప్రామాణికం కావాలి. అర్జీదారుల సమస్యలను అత్యంత నాణ్యతగా పరిష్కరించినప్పుడే ప్రజలకు మనపై విశ్వాసం కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా దరఖాస్తులు ఎన్ని వచ్చాయి, ఎప్పుడు వచ్చాయి, ఫీల్డ్ కు వెళ్ళారా, విచారణ చేశారా, నోటీసులు ఏమైనా ఇచ్చారా, తదుపరి ఎలాంటి చర్యలు తీసుకున్నారన్న అంశాలలో అధికారులతో కలెక్టరు సమీక్షించారు.

సమస్య వచ్చిన మరుసటి రోజు క్షేత్రస్థాయికి వెళ్లి విచారణ చేయాలి. అర్జీదారులతో కలిసి ఫోటో దిగాలి. ఏదైనా నోటీసు ఇవ్వాల్సిన అవసరం ఉంటే నోటీసు ఇచ్చి గడువు తర్వాత ఆ సమస్య తమ పరిధిలో ఉంటే తప్పనిసరిగా పరిష్కరించాలి. ఒకవేళ పై స్థాయికి వెళ్లాల్సి ఉంటే ఆ విషయాన్ని అర్జీదారుకు స్పష్టంగా వివరించి తగిన ఎండార్స్మెంట్ ఇచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టరు సూచించారు. బియాండ్ ఎస్ఎల్ఏ పరిధిలోకి ఎట్టి పరిస్థితుల్లో అర్జీలు వెళ్లకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకొని పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ శాఖకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా వచ్చిన దరఖాస్తులను ఆయా మండల తాసిల్దారులు, డివిజన్ స్థాయిలో ఆర్డిఓలు ప్రాధాన్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అందిన దరఖాస్తులలో మూడు రోజుల్లోపు పరిష్కరించాల్సిన దరఖాస్తులు ఉన్నాయని... ఇందుకు గల కారణాలను ఆయా మండల తాసిల్దార్ లను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు జారీ చేశారు. జిల్లా అధికారులందరూ కూడా వారి శాఖలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తాం

### - వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్



**మదనపల్లె క్రైమ్-సూర్య వాస్తవం:** కూటమి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ ప్రజలలో మమేకమవుతూ, వారికి అండగా ఉంటామని వైయస్ఆర్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా సోమవారం జగన్ కాలనీలో వైసిపి నాయకులు రఫీ గృహప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యారు.అనంతరం నోముల పండుగను పురస్కరించుకొని చిప్పిలి మల్లికార్జున రెడ్డి ఆహ్వానం మేరకు కార్తీక పూజాకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘనస్వాగతం పలికి, శాలువలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలు, కూటమి ప్రభుత్వ పాలన వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలను చేరువ చేయాలని పిలుపునిచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రి చేయడానికి తామంతా కలిసికట్టుగా పనిచేయాలన్నారు. నియోజకవర్గంలో ఏకార్యకర్త అధైర్యపడొద్దని,ప్రతి కార్యకర్తకు తాము అండగా వుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె మున్సిపల్ కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్, జెసిఎస్ కన్వీనర్ అనంత మునిశేఖర్, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేయాలి



**బి. కొత్తకోట, సూర్య వాస్తవం :** అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఎస్ మనోహర్ రెడ్డి, ఏఐటీయూసీ మండల కార్యదర్శి రఘునాథ్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) రాష్ట్ర సమితిల పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా సచివాలయాల వద్ద నిర్వహిస్తున్న ఇంటి స్థలాల అర్జీల సమర్పణ కార్యక్రమంలో భాగంగా, సోమవారం బి. కొత్తకోట మండలంలోని బీరంగి గ్రామ సచివాలయం వద్ద అర్జీలు సమర్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలకు మూడు సెంట్లు ఇంటి స్థలం,పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలకు రెండు సెంట్లు ఇంటి స్థలం ఇస్తూ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు రుణం మంజూరు చేయాలన్నారు. ఇంటిని నిర్మించుకోవడానికి ఇసుక, ఇటికి,సిమెంటు,స్టీలు, ఉచితంగా ఇవ్వాలని నినాదాలు చేశారు. అనంతరం పేదలతో కలిసి సచివాలయ సిబ్బందికి అర్జీలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు నారాయణస్వామి, అష్రఫ్‌అలీ, శంకరప్ప, లక్ష్మన్న, రమణమ్మ, వెంకటమ్మ, లీలావతి, గంగాదేవి, గంగన్న, నరసింహులు, శంకర పాల్గొన్నారు.

## తొలి స్వాతంత్ర్య సమరయోధురాలు

# ఝాన్సీ లక్ష్మీబాయి




### - నేడు మణికర్ణిక జయంతి

**ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం:** ఝాన్సీ లక్ష్మీబాయి అసలు పేరు మణికర్ణిక. ఆమె 1828వ సంవత్సరము నవంబరు నెల 19 న మహారాష్ట్ర కు చెందిన సతారలో ఒక కర్హాడీ బ్రాహ్మణుల వంశంలో వారణాసిలో విక్రమ నామ సంవత్సరం బహుళ పంచమీ నాడు జన్మించింది. డీ.బీ పరాస్నిస్ అనే చరిత్రకారుడు రాణీ నవంబర్ 19, 1835 వ సంవత్సరంలో జన్మించినట్లు ఆమె జీవిత చరిత్రలో పేర్కొన్నాడు. కానీ దీనికి వేరే చారిత్రక ఆధారాలు లేకపోవడం వలన 1828 అన్ని చోట్లా ఆమోదింపబడుతున్నది. దీనికి ఆధారం 1854లో జాన్ లాంగ్ అనే ఆంగ్లేయుడు రాణిని కలవడానికి వెళ్ళినపుడు ఆమె తరుపు గుమస్తా ఆయనకు రాణీ 26 ఏళ్ళ స్త్రీ అని చెప్పడం జరిగింది. ఈమె తల్లిదండ్రులు మోరోపంత్ తాంబే, భాగీరథీబాయిలు. వీళ్ళది సాంప్రదాయ బ్రాహ్మణ కుటుంబం. ఆమె తల్లి చాలా తెలివైనదీ, ఆధ్యాత్మిక ధోరణి మెండుగా కలది.

ఈమె పేరు మణికర్ణిక కాగా ఆమె ను ముద్దుగా మను అని పిలుచుకునేవారు. మను నాలుగేళ్ళ ప్రాయంలో ఉండగానే ఆమె తల్లి కన్ను మూసింది. దాంతో ఆమెను పెంచాల్సిన బాధ్యత తండ్రి మీద పడింది.

#### ఝాన్సీ లక్ష్మీబాయి నేపథ్యం

మను తండ్రి రెండవ బాజీరావు పెష్వా దగ్గర సైన్యాధ్యక్షుడిగా పనిచేసేవాడు. బాజీరావు పంత్ ను బిఠూర్ కు పిలిపించి ఆశ్రయమిచ్చి ఆదుకున్నాడు. బాజీరావు కు సంతానం లేకపోవడంతో నానా సాహెబ్ అనే బాలుని దత్తత చేసుకున్నాడు. నానా సాహెబ్, అతని పినతండ్రి కుమారుడు రావు సాహెబ్ మనూబాయిని తమ చెల్లెలిగా ఆదరించారు. వీరు ముగ్గురూ కలిసే విద్యలన్నీ నేర్చుకున్నారు. కత్తిసాము, గుర్రపుస్వారీ, తుపాకీ పేల్చడం వంటి విద్యలంటే మనూకు మక్కువ ఎక్కువ. ఖడ్గం ధరించి, కళ్ళెం బిగించి గాలి విసురుకు ఉవ్వెత్తుగా ఎగిరే కురులతో గుర్రపు స్వారీ చేస్తూ నానా సాహెబ్ వెంట మనూబాయి దుసుకొని పోయేది.

#### వివాహం

లక్ష్మీబాయికి 13 ఏళ్ళ వయసులోనే 1842లో ఝాన్సీ పట్టణానికి రాజైన గంగాధరరావు నెవల్కార్ తో వివాహమైంది. దీంతో ఆమె ఝాన్సీ పట్టణానికి మహారాణి అయింది. అప్పటి ఆచారాల ప్రకారం మహారాణి అయిన తర్వాత ఆమె పేరు లక్ష్మీబాయి అయింది. 1851లో లక్ష్మీబాయికి ఒక కుమారుడు జన్మించాడు. అయితే ఆ పిల్లవాడు నాలుగు నెలల వయసులోనే కన్నుమూశాడు. బిడ్డ మరణం నుండి తేరుకోలేని గంగాధర్రావుకు 1853 లో విపరీతమైన అనారోగ్యం సోకింది.

వేరే బిడ్డను ఎవరినైనా దత్తత తీసుకోమని అందరూ సలహా ఇచ్చారు. దాంతో ఆయనకు దూరపు బంధువైన వాసుదేవ నేవల్కర్ కుమారుడైన దామోదర్ రావు అనే పిల్లవాడిని చనిపోవడానికి కేవలం ఒక్క రోజు ముందుగానే దత్తత తీసుకున్నారు. 1853, నవంబర్ 21 వ తేదీన గంగాధరరావు మరణించాడు.

#### ఆక్రమణ

వివాహం తరువాత ఆమె పేరు లక్ష్మీబాయిగా మార్చబడింది. సభలో ఆమె తండ్రికున్న ప్రాబల్యం వలన, మిగిలిన యువతులు, ఎవరైతే జెనన కి నిర్బంధం చేయబడి ఉంటారో, వాళ్ళకంటే ఎక్కువ స్వాతంత్ర్యం ఈమెకు వుండేది. ఆమె సాయుధ దళం, గుర్రపుస్వారీ, విలువిద్యలలో ప్రావీణ్యం సంపాదించింది. అంతే కాకుండా తన స్నేహితురాళ్ళందరినీ చేర్చుకొని సభలో ఒక సైన్యాన్ని తయారుచేసింది.

గంగాధర్రావు మరణించే సమయానికి డల్హౌసీ భారత గవర్నర్ జనరల్ గా ఉన్నాడు. హిందూ సాంప్రదాయం ప్రకారం దామోదర్ రావు రాజ్యానికి వారసుడు కావల్సి ఉన్నా బ్రిటీష్ ప్రభుత్వం అందుకు అంగీకరించలేదు. దామోదర్ రావు రాజా కు రక్త సంబంధం కానందువలన అంటే దత్త సంబంధం కావున, ఈస్ట్ ఇండియా కంపనీ గవర్నర్-జెనరల్ లార్డ్ డెల్ హౌసి రాజ్య సంక్రమణ సిద్ధాంతం ప్రకారం రావు సింహాసనాన్ని అధిష్టించే అధికారం లేదని అతనిని నిరాకరించాడు. దాంతో లక్ష్మీ బాయి ఈస్ట్ ఇండియా కంపెనీ కి చెందిన ఒక న్యాయవాది రాబర్ట్ ఎల్లిస్ ను సంప్రదించి లండన్ న్యాయస్థానంలో దావా వేసింది. ఆ న్యాయవాది కేసును చాలా చక్కగా వాదించినా లాభం లేకపోయింది. కేసును న్యాయస్థానం కొట్టివేసింది. ఆంగ్లేయులకు రాణి మీద కక్ష కలిగింది. వారి రాజాభరణాలను స్వాధీనం చేసుకున్నారు. మార్చి 1854 లో రాజు ఋణపడి ఉన్న 60 వేల రూపాయలను ఆమెకు లభించే పింఛను నుంచి తీసేసుకున్నారు. ఆమె తక్షణం ఝాన్సీ పట్టణాన్ని విడిచి వెళ్ళాల్సిందిగా ఆదేశించారు. కానీ రాణి అందుకు సమ్మతించలేదు. తాను ఝాన్సీ పట్టణాన్ని విడిచి వెళ్ళేది లేదని ప్రతిజ్ఞ పూనింది.

పా ట ం
ఆ వె ం ను
తీ న ం కు
వెళ్తానన్న

తాం తి య గా
త ్ ఎ
న హా య ాన్ని
తి ర న్క రి న్తూ
ఆమె ఒక
నిచ్చెన ను
తా వ ం ృ ని

#### గొప్ప తిరుగుబాటు

రాణి ఝాన్సీని ఇవ్వకూడదని నిశ్చయించుకొన్నది. ఆమె తన సైన్యాన్ని బలపర్చి, తమకు తాముగా వచ్చిన వాళ్ళను పోగుచేసి ఒక సేనను తయారుచేసింది. మహిళలకు కూడా యుద్ధ శిక్షణ ఇవ్వబడింది. యుద్ధ వీరులైన గులాం గాస్ ఖాన్, దోస్త్ ఖాన్, ఖుదా బక్ష్, లాల భు బక్షి, మోతీ బాయి, సుందర్-ముందర్, ఖాసి బాయి, దీవాన్ రఘునాథ్ సింగ్, దీవాన్ జవహర్ సింగ్ రాణి బలగంలో ఉన్నారు.

#### 1857 తిరుగుబాటు

జనవరి 1858లో బ్రిటిష్ సైన్యం ఝాన్సీ ని ముట్టడించడం ప్రారంభించింది. రెండు వారాల పోరాటం తర్వాత ఆంగ్లేయులు నగరాన్ని చేజిక్కించుకోగలిగారు. కానీ రాణి మాత్రం మగ వేషంలో దత్తత తీసుకున్న చిన్న బిడ్డను వీపున తగిలించుకుని వారి కన్నుగప్పి పారిపోయింది. కల్పి అనే ప్రదేశానికి చేరుకుని తాంతియా తోపే అనే విప్లవకారుణ్ణి కలుసుకోగలిగింది. ఆమె, చిన్నవాడు అయిన దామోదర్ రావు, తన బలగాలతో కల్పి కి పారిపోయి తాంత్యా తోపే ఉండే తిరుగుబాటు దారులతో చేరింది. రాణి, తాంత్యా తోపే గ్వాలియర్ కు వెళ్లి తమ తిరుగుబాటు బలగాలను ఒకటి చేసి గ్వాలియర్ మహారాజ సైన్యాన్ని ఓడించి తమ బలగాలతో వాళ్ళను పూర్తిగా నశించి పోయేలా చేసారు. తరువాత వాళ్ళు కపటోపాయముతో గ్వాలియర్ కోటను ఆక్రమించుకొన్నారు. కాని,1858 జూన్ 17,లో రెండో రోజు యుద్ధములో రాణి మరణించింది. ఈమె మరణానికి కారణమైన పరిస్థితుల గురించి చాలా వాదనలున్నాయి. ఇప్పటి బ్రిటీష్ రిపోర్టులను బట్టి ఆమె బుల్లెట్ గాయాలు తగిలి మరణించిందని తెలుస్తోంది. టి.ఎ మార్టిన్ రాసిన లేఖ ఆధారంగా ఈ విషయం తెలుస్తోంది." తో న తో పురమాయించింది. దాని సహాయంతో దగ్గరే ఉన్న గడ్డి వామి పైకి ఎక్కి దాన్ని తగుల బెట్టమని చెప్పింది. ఆమె అనుచరులు అలాగే చేశారు. ఇది ఫూల్ భాగ్ వద్దనున్న గుసైన్ బాగ్ వద్ద జరిగింది. నేను అక్కడికి వెళ్ళి చూశాను. తర్వాత మూడు రోజులకు బ్రిటీష్ వారు గ్వాలియర్ ను చేజిక్కించుకున్నారు. గ్వాలియర్ యుద్ధం గురించి జనరల్ రోస్ ప్రస్తావిస్తూ విప్లవకారుల్లోకెల్లా ఆమే అత్యంత ధైర్య సాహసాలతో పోరు సల్పిందని కితాబిచ్చాడు. దాని వల్లనే ఆమె భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోవడమే కాక 19వ శతాబ్దంలో మహిళా సాధికారతకు ఆదర్శ ప్రాయంగా నిలిచింది.

#### మరణం

ఆమె 1858 జూన్ 17 లో గ్వాలియర్ లో యుద్ధ సమయములో తన ఎనిమిదవ యుద్ధ గుర్రంతో మరణించింది. అది గ్వాలియర్లోని ఫూల్ బాఘ్ దగ్గర కోతః-కి-సేరిలో జరిగింది. ఆమె యుద్ధ వీరులకు యుద్ధ బట్టలు తొడిగించి గ్వాలియర్ కోటను రక్షించటానికి యుద్ధానికి తీసుకెళ్ళింది. ఇది ఇప్పుడు ఉత్తర ప్రదేశ్లో ఉండే లక్నోకి పడమరగా 120 మైళ్ళ దూరంలో ఉంది. మూడు రోజుల తరువాత బ్రిటిష్ వాళ్ళు గ్వాలియర్ ను ఆక్రమించుకొన్నారు. గ్వాలియర్ యుద్ధ నివేదిక ప్రకారం, గెనరల్ సర్ హుఘ్ రోస్ ఆమెని "చాలా చెప్పుకోదగిన అందమైనది, తెలివైనది, పట్టుదల కలది" అని "తిరుగుబాటు నాయకులలో కెల్లా అతి భయంకరమైనది" అని వర్ణించారు. కాని, కొరతగా ఉన్న శవాన్ని గుర్తించి, అది రాణి అని నమ్మించారని, " పరాక్రమ" పటాలముగా చెప్పబడే ఆమె గ్వాలియర్ యుద్ధంలో చనిపోలేదని కెప్టన్ రీస్ నమ్మబడి, "ఝాన్సీ మహారాణి బ్రతికే ఉంది!" అని బహిరంగంగా ప్రకటించాడు. ఆమె ఎక్కడైతే మరణిచిందో అక్కడే అదే రోజు ఆమెకు అంత్య క్రియలు జరిగాయని నమ్మకం. ఆమె పరిచారికలలో ఒకరు అంత్యక్రియల సన్నాహాలకు సహాయపడింది. ఆమెకున్న ధైర్యము, పరాక్రమము, వివేకము, భారతదేశంలో 19 వ శతాబ్దములో మహిళలకున్న అధికారం పై ఆమెకున్న ముందుచూపు, ఆమె చేసిన త్యాగాలు ఆమెని స్వాతంత్ర్య పోరాటంలో ఒక ప్రసిద్ధ వ్యక్తిగా నిలిపాయి. ఝాన్సీ, గ్వాలియర్ లలో ఆమె గుర్తుగా కంచు విగ్రహాలను స్థాపించారు. రెండింటిలోను ఆమె గుర్రం పైన కూర్చున్నట్టుగా చిత్రీకరించారు.

ఝాన్సీ అధికారం పోయిన కొన్ని రోజులకే ఆమె తండ్రి అయిన మోరోపంత్ తాంబేని పట్టుకొని ఉరితీసారు. .తన దత్త పుత్రుడైన దామోదర్ రావు, బ్రిటిష్ ప్రభుత్వం నుంచి భరణం ఇవ్వబడ్డాడు, కాని అతనెప్పుడు తమ పిత్రార్జితాన్ని అందుకోలేదు.

#### ప్రాబల్యం

రాణి లక్ష్మీబాయి దేశీయ శూరురలైంది, ఆమెను వీరనారి కి ఒక గొప్ప ఉదాహరణగా చెప్పుకోవచ్చు. భారత దేశీయ సేనలో మొదటి మహిళా సమూహమును, తయారు చేసినప్పుడు దానికి ఈమె పేరు పెట్టారు. భారత దేశ కవయిత్రి అయిన సుభద్ర కుమారి చౌహాన్ వీర రస శైలిలో ఆమె గురించి ఒక కవిత రచించారు. అది ఇప్పటికి భారత దేశ బడి పిల్లల చేత చెప్పబడుచున్నది. 1878 లో పుస్తకం ది హిస్టరీ ఆఫ్ ది ఇండియన్ మ్యూటిని పుస్తకం ప్రకారం కొలోనెల్ మల్లెసన్ చెప్పినదేంటంటే "...ఆమె ప్రజల నమ్మకం ప్రకారం ఆమె దౌర్జన్యంగా తిరుగుబాటులోకి రప్పించబడిందని అది న్యాయమైనదని వాళ్లకి ఆమె ఎప్పటికి శూరురాలు.

---

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు



**ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం:** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని విశ్రాంత ఉప విద్యాశాఖాదికారి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సోమవారం రామశ్వరం గ్రంథాలయంలో ఆయన మఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని వాటిని మేధావులు అయిన కవులు, రచయితలు సమాజనికి అందించిన అపూర్వసంపద అన్నారు. పిల్లలు చిన్నతనం నుండే మహనీయల జీవిత చరిత్రలు వైజ్ఞానిక గ్రంథాలను చదివి ఉత్తమ జీవి పౌరులు గా ఎదగాలని అన్నారు. ఈ సందర్భంగా కవుల ను సత్కరించడం ఎంతో సంతోషమన్నారు. గ్రంథాలయ వారోత్సవాలలో పాల్గొన్న కవులు జింకా సుబ్రమణ్యం, జి. వెంకటేశ్, విశ్రాంత ప్రధానోపాద్యాయులు రాజశేఖర్ రాజును ఘనంగా శాలువాల తో సత్కరించారు. ఈ సమావేశంలో విశ్రాంత వైమానికదళ ఇంజనీర్ వెంకట కొండయ్య, గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబాంసాహెబ్, రవిబాబు, శ్రీనివాసులరెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతుల అందజేత



**పెద్దతిప్ప సముద్రం- సూర్య వాస్తవం :** యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. సోమవారం పెద్దతిప్ప సముద్రం మండలంలోని బూర్లపల్లి జడ్పీ హైస్కూల్ లో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు, స్వీట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బాల సంజీవు, ఉపాధ్యాయులు గాయత్రి, రెడ్డెప్ప రెడ్డి,స్కూల్ చైర్మన్ జయచంద్ర రెడ్డి, యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ సభ్యులు విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం

**గుమ్మగట్ట-సూర్య వాస్తవం:** సోమవారం డిస్టిక్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్ వారి అదేశముల మేరల రాయదుర్గం ప్రోహిబిషన్ ఎక్సైజ్ నేరములు అరికట్టడం నిమిత్తం ఎక్సైజ్ సూపర్డెంట్ రిట్ టాస్క్ పోర్స్ ఇన్ స్పెక్టర్, మరియు రాయదుర్గం మాక్మెంట్ ఇన్స్పెక్టర్ వారి సిబ్బందితో కలసి గుమ్మగట్ట మండలంలో మారెంపల్లి గ్రామానికి చెందిన కె.తిప్పేస్వామి ఇంటి పరిసరాలలో 3 బ్యాగులు కర్ణాటక మద్యమాన్ని స్వాధీనం చేసుకున్నారు. సర్దార్ వ్యక్తిని రిమాండ్ కు తరలించడం జరిగింది. ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి సోమశేఖర్ తెలిపారు. ఎవరైన అక్రమ మద్యము, అమ్మితే శిక్ష తప్పదని అన్నారు. రవాణా చేసిన వారి, సమాచారం తెలియజేయమన్నారు

## మహాదేవునికి విశేష పూజలు



**ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం:** శివ దేవునికి ప్రీతికరమైన కార్తీక మాస మూడవ సోమవారం సందర్భంగా ప్రొద్దుటూరు శైవాలయాలలో సోమవారం విశేష పూజలు నిర్వహించారు. పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరాలయంలో ఆలయ మూలవిరాట్టులైన అగస్త్యేశ్వర స్వామికి, రాజరాజేశ్వరీ దేవికి, గణపతి, కుమార స్వామి, అయ్యప్ప స్వామికి విశేష పూజలు,మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు అమ్మవారికి సహస్రనామ కుంకుమార్చనలు, పట్టణంలోని పెన్నానది తీరాన వున్న రాజరాజేశ్వరీ దేవి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆలయ మూలవిరాట్టులైన రామలింగేశ్వర స్వామికి, రాజరాజేశ్వరీ దేవికి, గణపతి, కుమార స్వామి, వీరభద్ర స్వామికి, వైఎంఆర్ కాలనీలోని సత్యనారాయణ స్వామి దేవాలయ ప్రాంగణంలోని కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో విశ్వేశ్వర స్వామికి, చాముండేశ్వరి దేవికి, పెన్నా నది ఒడ్డున వున్న అమృతేశ్వరాలయంలో అమృతేశ్వర స్వామికి, పార్వతీ దేవికి, పట్టణంలోని బొల్లవరంలో, బుడ్డాయపల్లె లో వున్న పార్వతీ పరమేశ్వరాలయంలో స్వామి, అమ్మవార్లకు విశేష గోక్షీర, పంచామృత అభిషేకాలు, విశేష పూజలు, పుష్పాలంకరణ చేశారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం కార్తీక దీపాలు సమర్పించారు.

## యువతి ఆత్మహత్యాయత్నం



**మదనపల్లె క్రైమ్-సూర్య వాస్తవం:** మనస్థాపంతో ఓ యువతి నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడినట్లు తాలూకా పోలీసులు తెలిపారు. మదనపల్లె మండలం, సిటిఎం కొత్తపేటకు చెందిన శ్రీనివాసులు కుమార్తె అపర్ణ (20) ఇంట్లో పని ఒత్తిడి కారణంగా సోమవారం నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. కుటుంబీకులు గమనించి బాధితురాలని చికిత్స కోసం వెంటనే స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించగా.. అత్యవసర విభాగం డాక్టర్లు మెరుగైన వైద్యం అందించడంతో కోలుకుంటూ ఉంది.

## కురబలకోట రోడ్డు ప్రమాద మృతుడి ఆచూకీ లభ్యం



**మదనపల్లె క్రైమ్-సూర్య వాస్తవం:** కురబలకోట మండలంలోని అంగళ్లు ఫ్లైఓవర్ బ్రిడ్జి దగ్గర ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతిచెందిన గుర్తుతెలియని యువకుడి ఆచూకీ లభించినట్లు ముదివే డిఎస్ఐ దిలీప్ కుమార్ సోమవారం మధ్యాహ్నం మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గం లోని కురబలకోట మండలం అంగళ్లు ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ గుర్తు తెలియని యువకుడు దుర్మరణం చెందిన విషయం పాటుకులకు తెలిసిందే అన్నారు. ఘటన జరిగిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి పంచిన అనంతరం పోస్టుమార్టం కోసం మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రిలోని మార్చులేక తరలించామన్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడంతో మృతుని ఆచూకీ లభించిందని చెప్పారు. మదనపల్లి బోర్ వెల్స్ లో పనిచేస్తున్న చత్తీస్గఢ్ రాష్ట్రం జార?ండ్ కు చెందిన రామ్ సింగ్ కోమటి(22) గుర్తించామన్నారు. ఇతను తన హీరో డీలక్స్ టూ వీలర్ వాహనంపై అంగళ్లు వైపు నుంచి రాయచోటి వైపు పోవుచుండగా అంగళ్లు ఫ్లై ఓవర్ ఆర్చ్ వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జికి సమీపంలోని ఆర్చి వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినాడని తెలిపారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు



**మదనపల్లె క్రైమ్-సూర్య వాస్తవం:** బసినికొండ బైపాస్ రోడ్డులో ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని తమిళనాడు వాసి తీవ్రంగా గాయపడినట్లు మదనపల్లె తాలూకా సీఐ కళా వెంకటరమణ తెలిపారు. సీఐ కథనం మేరకు.. తమిళనాడు సేలం కు చెందిన మారముత్తు(45) స్థానిక సీటీఎం రోడ్డులోని దేవతానగర్‌లో ఉన్న బంధువుల ఇంటికి రాత్రి బైకుపై బయలుదేరాడు. స్కూటర్ మార్గమధ్యంలోని మదనపల్లి మండలం, బసినికొండ బైపాస్ రోడ్డులోని రాయల్ హెూటల్ వద్ద గుర్తు తెలియని వాహనం అర్ధరాత్రి ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి రోడ్డుపై పడి ఉన్న జతగాత్రుని చికిత్సల నిమిత్తం, స్థానికులు వెంటనే అతడిని జిల్లా ఆస్పత్రికి తరలించారు. అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్య చికిత్సలు అందించారు. అయినా ఆరోగ్యం కుదుటపడకపోవడంతో వెంటనే తిరుపతి రుయాకు వెళ్లాలని డాక్టర్లు సూచించడంతో బాధితుడిని తిరుపతికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు

## బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**లక్కిరెడ్డిపల్లి-సూర్య వాస్తవం:** జిల్లా బాలల పరిరక్షణ విభాగ సిబ్బంది వారి అధ్వర్యంలో లక్కిరెడ్డిపల్లి మండలంలోని కస్తూర్బా గురుకుల బాలికల పాఠశాల నందు బాలికలకు సోమవారం చట్టాల గురించి అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ బాల బాలికలకు బాలల హక్కుల గురించి పిఓఐసి రామలక్ష్మి తెలియజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల బాలికల రక్షణ మరియు సంరక్షణ గురించి మరియు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098,112 %డ% 100 తెలియజేసారు. అవుట్ రిచ్ వర్కర్ సురేష్ మాట్లాడుతూ బాల్య వివాహాల మరియు పరిసర ప్రాంతాలలో అనాధ పిల్లలు గురించి 1098 కు సమాచారం అదివ్వాలని తెలియజేసారు. కుల మత బేధాలు ఉండకూడదని మరియు సోదర భావంతో మెలగాలని, ఉన్నత స్థానాలను అధిరోహిచాలని,క్రమశిక్షణ గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ మరియు అంగన్వాడి సూపర్వైజర్లు మరియు కేజీబీవీ ఎస్ఓ మరియు సిబ్బంది సోషల్ వర్కర్ శైలజ, ఆపిధ, బోధన సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు ఇంటి స్థలాల కోసం వినతి



**మైదుకూరు-సూర్య వాస్తవం:** పేదలకు పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు ఇంటి స్థలం, గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని, భూమిలేని నిరుపేదలకు ఒక హెక్టారు భూమిని ఇవ్వాలని, మేనిఫెస్టోలో చెప్పిన విధంగా సంక్షేమ పథకాలు అన్నింటినీ అమలు చేయాలని భారత కమ్యూనిస్టు సిపిఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక బి కే ఎం యు లా రాష్ట్ర పిలుపులో భాగంగా మైదుకూరు తాసిల్దార్ కార్యాలయం నందు ధర్నా నిర్వహించి అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మైదుకూరు తాసిల్దార్ రాజా సింహ నరేంద్ర గారికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మైదుకూరు నియోజకవర్గం కార్యదర్శి పి. శ్రీరాములు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్ లు మాట్లాడుతూ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు పేదలకు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు ఇంటి స్థలాన్ని, పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు స్థలాన్ని దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని, వందలాది ఎకరాలు ప్రభుత్వ భూములు ఈ మండలంలో అన్ని ప్రాంతం అయ్యాయని వాటిని ప్రభుత్వం స్వాధీన పరుచుకొని భూమిలేని పేద రైతులకు ఒక హెక్టారు భూమిని ఇవ్వాలని, గత ప్రభుత్వం కన్నా మిన్నగా సంక్షేమ పథకాలన్నిటిని అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం ఇప్పటివరకు ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయకపోవడం చాలా దుర్మార్గకరమని పేద ప్రజల అభివృద్ధికి సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలని లేనిపక్షంలో సిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసనలను, ఆందోళనలను తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ధర్నా కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ, ప్రజా సంఘాల నాయకులు డి. సుబ్బరాయుడు, బి. పీరయ్య. శంకర్, ప్రకాశం, జయరాజు, లక్ష్మయ్య, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ నాయకులు కైపు భాస్కర్, విజయమ్మ, షబానా, మరియమ్మ, పుల్లమ్మ, లక్ష్మీదేవి లతోపాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొనడం జరిగింది.

## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు



**దువ్వూరు-సూర్య వాస్తవం :** మండల పరిధిలోని ఉన్నటువంటి శివాలయాలలో కార్తీక మాసం 3వ సోమవారం పురస్కరించుకొని భక్తులతో కిటకిటలాడాయి. మండల కేంద్రమైన దువ్వూరు సమీపంలోని పాతదువ్వూరు లోని భీమలింగేశ్వర స్వామి, కనగుదూరు,ఇడమడక, నీలాపురంలోని కోంద్రాయుడు స్వామి, పుల్లారెడ్డిపేట, గుడిపాడు ,చింతకుంట, పెద్ద సింగన పల్లె, గోపులాపురం క్రాస్ రోడ్డు వద్ద గల శివాలయం నందు ,తదితర ప్రాంతాలలో ఉన్నటువంటి శివాలయాలలో భక్తులు వెళ్లి మూలవిరాటుకు పూజా కార్యక్రమాలను చేపట్టారు. ప్రధానంగా పురాతన శివాలయాల ఎదురుగా ఉన్నటువంటి ధ్వజస్తంభానికి పసుపు కుంకుమతో పూజా కార్యక్రమం చేపట్టి కాయ కర్పూరాలను అందజేశారు. అలాగే శివాలయాల ఎదురుగా ఉ న్నటువంటి ధ్వజస్తంభం ప్రాంతాలలో మట్టి దీపాలను వెలిగించడం జరిగింది. పలు ప్రాంతాలలో మొక్కుబడి కలిగిన వారు తీర్థప్రసాదాలను అక్కడికి విచ్చేసిన భక్తులకు ప్రధానం చేశారు. అయితే మూడో కార్తిక సోమవార మాసంలో మండల వ్యాప్తంగా ఉన్నటువంటి శివాలయాలలో అన్న ప్రసాదాలు శివపార్వతుల కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. అలాగే కేవలం శివాలయాలలోని కాకుండా పలు దేవాలయాలలో పూజా కార్యక్రమాలను కూడా భక్తులు చేపట్టడం కనిపించింది.

## వైభవంగా శివపార్వతుల కల్యాణోత్సవం



**పెద్దతిప్ప సముద్రం, సూర్య వాస్తవం :** పెద్దతిప్ప సముద్రం మండల కేంద్రంలోని శ్రీ ప్రసన్న పార్వతీ సమేత విరూపాక్షేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ సేవకులు సనగరం పట్టాభిరామయ్య ఆధ్వర్యంలో సోమవారం ఉదయం మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రుద్ర హెూమం, పూర్ణాహుతి, మంగళహారతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. సాయంత్రం వేద పండితులచే శివపార్వతుల కళ్యాణోత్సవం, కార్తీక దీపోత్సవం ను వైభవంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ సేవకులు సనగరం పట్టాభిరామయ్య భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## మున్సిపల్ స్థలాల ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి



**ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం:** మున్సిపల్ స్థలాల ఆక్రమణ పై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నేత సుధాకర్ మాదిగ కోరారు. సోమవారం ఈ విషయమై ఆయన మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో కమిషనర్ మల్లికార్జున కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ పట్టణంలోని ఆక్రమాలను అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలని చట్టపరిధిలో చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో చాలా ప్రాంతాల్లో మున్సిపాలిటీకి చెందిన విలువైన స్థలాలు ఆక్రమణ అక్రమ నిర్మాణాలకు గురి అయ్యారని, వెంటనే ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని కమిషనర్ ను కోరారు.

## ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ట



**వీరబల్లి-సూర్య వాస్తవం:** మండలంలోని పెదవీడు పంచాయతీ కొత్తపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసి చేసిన సీతారాముల విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు ఈ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ గాలివీటి రాజేంద్ర నాథ్ రెడ్డి మరియు సర్పంచి నాగిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి గ్రామస్తులఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సీతారాముల విగ్రహాలు ప్రవేశ సందర్భంగా ప్రతిరోజు ఆలయంలో భజన కార్యక్రమం కూడా నిర్వహిస్తే ఎంతో మంచిదని అదేవిధంగా కార్తీక మాస సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తే ఎంతో మంచి జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాలివీటి విజయ భాస్కర్ రెడ్డి మనీ రాజు సుబ్బరామరాజు రామ్మోహన్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## భక్త కనకదాసు బాటలో నడుద్దాం

### - జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**అన్నమయ్య-సూర్య వాస్తవం:** భక్త కనకదాస చూపిన బాటలో నడుద్దామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. సోమవారం భక్త కనకదాస జయంతి సందర్భంగా రాయచోటి కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... కర్ణాటక ప్రాంతానికి చెందిన భక్త కనకదాస, సామాన్యులకు అర్ధమయ్యే విధంగా కన్నడ భాషలో రచనలు, కీర్తనలు రాసి కృష్ణుడి భక్తుడయ్యారన్నారు. ఆయన తన రచనల ద్వారా సమ సమాజ నిర్మాణానికి దోహదం చేశారన్నారు. ఆయన చూపిన బాటలో మనమందరం నడవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సందప్ప, కురుబ సంఘ నాయకులు బండి రెడ్డప్ప, శివ, న్యాయవాది ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**రాయచోటి -సూర్య వాస్తవం:** జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని రాయచోటి డైట్ కళాశాల నందు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగినది. విజ్ఞానాన్ని పెంచే గ్రంథాలయాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని డైట్ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతిర్మయి అన్నారు. గ్రంథాలయ అధికారి భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని ప్రతిరోజు ఒక కార్యక్రమం నిర్వహిస్తున్నామని అందులో భాగంగా 19న విద్యార్థులకు వక్తృత్వ మరియు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని, విద్యార్థులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైట్ కళాశాల ప్రిన్సిపల్ జ్యోతిర్మయి, అధ్యాపకులు శివ భాస్కర్, రెడ్డప్ప రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంక్రీట్ పద్ధతులపై విద్యార్థులకు అవగాహన



**ప్రొద్దుటూరు- సూర్య వాస్తవం:** మండలంలోని లింగాపురం లో వున్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం బిటెక్ సివిల్ విద్యార్థిలకు మైలవరం నీటిపారుదల శాఖ ఏఈఈ సుబ్బారావుచే "అడ్వాన్స్ కాంక్రీట్ మెటీరియల్స్ విత్ అసోసియేషన్ ఆఫ్ ఏసిసిఈ" అనే అంశంపై ప్రిన్సిపాల్ డా. పాండురంగన్ రవి ఆధ్వర్యంలో ఎక్స్ పెర్ట్ టాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు నూతన కాంక్రీట్ పద్ధతులు, టెక్నాలజీ, వాటి యొక్క స్ట్రెంత్, సివిల్ ఇంజనీరింగ్ లో ఉద్యోగ అవకాశాలు గురించి అవగాహనా కల్పించారు. సివిల్ హెచ్ఓడి సురేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పటికప్పుడు పరిస్థితులకు అనుగుణంగా టెక్నాలజీ పెంపొందించుకుంటూ భవిష్యత్తులో వినియోగించుకోవాలని అన్నారు. చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులు సద్వినియోగపరుచుకోవాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.


PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )